స్థాపితం 1928

The Largest Circulated Telugu Daily

రిజిస్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

సంపుటి 17 సంచిక 229 • హైదరాబాదు 11—7—1964 శనివారం • 4 పేజీలు 7 పైసలు

విజయవాడ అగ్నిప్రమాద బాధితులకు జాతీయ సహాయతానిధినుండి 25వేలు

హైదరాబాద్, జులై 10

విజయవాడలో కిందటి నెలలో సంభవించిన గృహదహన సంఘటనల వల్ల నష్టపడిన ప్రజలకు సహాయము కల్పించే నిమిత్తము ప్రధాని శ్రీలాల్ బహద్దురుశాస్త్రి జాతీయ సహాయతానిధినుండి 25 వేల రూపాయలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి పంపారు. శ్రీ శాస్త్రి ఈవరకే 5వేల రూపాయలు నేరుగా కృష్ణాజిల్లా కలెక్టరుకు పంపివున్నారు.

చైనా విస్తరణ కాంక్ష నిరసన: మలేషియాకు మద్దతు

దక్షిణప్రాంత విద్యుచ్ఛక్తి గ్రిడ్ ఏర్పాటు

శ్రీ జె.వి.నరసింగరావు అధ్యక్షుడుగా ప్రాంతీయ బోర్డుకు శ్రీ నిజలింగప్ప ప్రారంభోత్సవం

బెంగుళూరు, జులై 10

మైసూరు, మద్రాసు, కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కలిపి ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె.వి. నరసింగరావు అధ్యక్షుడుగా దక్షిణ ప్రాంత విద్యుచ్ఛక్తి బోర్డును ఈవేళ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప ప్రారంభోత్సవం చేసారు.

శ్రీ జె.వి. నరసింగరావు ప్రారంభోపన్యాసమిస్తూ దక్షిణాది రాష్ట్రాలన్నింటికి కలిసి ఒకే గ్రిడ్ ఏర్పాటు చేయడం వల్ల నాల్గు రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి గరిష్ఠ డిమాండును 106 మెగావాట్ల వరకూ తగ్గించ నిలువ విద్యుచ్ఛక్తి కెపాసిటీ 148 మెగావాట్లు తగ్గించడం కూడా జరుపవచ్చునని ఇదంతా మూడో ప్రణాళికాంతానికే సాధ్యమనీ కాగా మొత్తం 252 మెగావాట్ల విద్యుచ్ఛక్తి పొదుపు కాగలదనీ వివరించారు. ఇందువల్ల 21 కోట్ల రూపాయలు ఖర్చు తగ్గుతుందని శ్రీ జె. వి. నరసింగరావు పేర్కొన్నారు.

నాల్గు రాష్ట్రాలకు కలిపి గ్రిడ్ ఏర్పాటు చేయడంవల్ల భారీ జెనరేటర్ల ద్వారా చవుకలో ఉత్పత్తి సాధించి విద్యుదుత్పత్తి ఖర్చు తగ్గించడం సాధ్యమని ఆయన అన్నారు. ప్రాంతమంతటికీ విద్యుత్తు సప్లయిపై నమ్మకంగా వ్యవహరించే వీలు దీనివల్ల ఏర్పడిందన్నారు.

శ్రీ నిజలింగప్ప అలిండియా గ్రిడ్ ఏర్పాటు లక్ష్యాన్ని గురించి ప్రస్తావించారు. ఎక్కడా ఎట్టివృథా విద్యుయోగము కాకుండా ఇచ్చి పుచ్చుకొనే పద్ధతిని అన్ని రాష్ట్రాలూ అనుసరించాలని ఆయన అన్నారు.

మైసూరులో కలరాకు 276 మంది మృతి

బెంగుళూరు, జులై 10

జులై 4 తో అంతమైన వారంలో మైసూరు రాష్ట్రమందు కలరావల్ల 276మంది మరణించారని ప్రజారోగ్య శాఖ నేడు ప్రకటించింది. మొత్తము 784 మందికి కలరా సోకిందట.

విమానం కూలి 33 మంది మృతి

న్యూఢిల్లీ, జులై 10

చెన్నైసీలోని పర్వతపాద ప్రాంతంలో యునైటెడ్ ఎయిర్ లైన్స్ విమానంకూలి దానిలోగల 33 మంది మరణించారు.

ఈ విమానం వాషింగ్టన్ నుండి న్యూయార్కువిల్లి వెళ్లుతూ ఉండెను. ఈ విమానం గాలిలోనే ప్రేలిపోయిందట.

భూటాన్ ప్రధాని హంతకుని కాల్చివేత

గాంగ్‌టక్, జులై 10

భూటాన్ ప్రధాని జిగ్మీడోర్జీని గత ఏప్రిల్ 5రాత్రి హత్యచేసిన వాయకు జూంబేను మరో నేరస్తుడు సాంగుడోర్జీ గతవారంలో తింపు నగరమందు పలువురు భూటాన్ అధికారుల సమక్షాన కాల్చివేయడం ద్వారా మరణశిక్ష అమలు పరచబడింది. మరణశిక్షకు పాలైన భూటాన్ డిప్యూటీ సేనాని బ్రిగేడియర్ బహాయాడు నాంగ్యాల్‌ను మే 17న చంపారు.

మరణశిక్ష విధించబడిన మరో ఇరువురు నేరస్తులకు భూటాన్ రాజు జన్మ భైదుకు తగ్గిస్తూ దాక్షిణ్యం చూపారు.

భూటాన్ ప్రధాని హత్య సందర్భంగా అరెస్టయిన మరో 50మంది సంగతి ఇంకా తేలలేదు.

తెనాలి సదస్సులో చైనా నాయకుల చిత్రాలు

శాసన సభలో ప్రశ్నలు

హైదరాబాదు, జులై 10

తెనాలిలో జరిగే అఖిలభారత అతివాద కమ్యూనిస్టుల సదస్సులో చైనా కమ్యూనిస్టు నాయకుల చిత్రాలు ప్రదర్శింపబడిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి నేడు శాసనసభలో ఒక కాంగ్రెస్ సభ్యుడు తెచ్చాడు.

చైనా మన దేశంపై దురాక్రమణ జరిపింది. దాని నాయకుల చిత్రాల ఈసదస్సులో ప్రదర్శించడం దేశ ప్రజలకు జాగారమైనవిషయం. ఈచైనా భక్తులపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకోదలుస్తున్నది అని కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ, శ్రీ లక్ష్మణదాస్ అడిగాడు.

స్పీకర్ ఈఅంశాన్ని స్వల్ప వ్యవధి ప్రశ్నరూపంలోనో లేక ప్రభుత్వదృష్టికి తెచ్చే ప్రతిపాదనరూపంలోనో చర్చకు తేవలసినదిగా సభ్యుని అదేశించారు.

కాశ్మీరు సమస్య

కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో టి.టి.కె. వివరణ

లండన్, జులై 10

ఇండియా-పాకిస్తాన్ సంబంధాలలో కాశ్మీరుసమస్య ప్రధానమైనదని పాకిస్తాన్‌తో భారతదేశం తన సంబంధాల మెరుగుపరచుకోదలుస్తున్నదని ఈ నిమిత్తమై తగు ప్రయత్నాలు గూడా ప్రారంభమైనాయని భారత ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న కామన్ వెల్తు ప్రధాన మంత్రుల సమావేశంలో పేర్కొన్నారు.

కాశ్మీరు వివాదము కామన్ వెల్తు ప్రధానుల సమావేశంలో చర్చింపదగినది కాదన్నారు వీరు.

ఆర్థికపు జూదాల నిషేధం బిల్లు

శాసన సభ నవంబరు సమావేశంలో ప్రభుత్వం ప్రవేశపెడుతుందని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, జులై 10

మనీ సర్క్యులేషన్ పథకాలు, లక్కీ మనీ పథకాలవంటి ఆర్థిక జూదాలను నిషేధిస్తూ శాసనసభా నవంబరు సమావేశములో ప్రభుత్వం ఒకబిల్లు తేబోతున్నట్లు నేడు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు

ఆర్థిక జూదాలనిషేధాన్ని కోరుతూ నేడు శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య -స్వ- ఒక అనధికార బిల్లు ప్రతిపాదించగా దానిపై చర్చలో జోక్యం తీసుకొని ముఖ్యమంత్రి పై విషయం వెల్లడించారు.

ఈవేళ శాసన సభలో అనధికార తీర్మానాలు పరిశీలించబడ్డాయి.

హోంమంత్రి మీరహ్మదలీఖాన్ తొలుత అనధికార బిల్లు అంశాలను గురించి మాట్లాడుతూ వాటితో ప్రభుత్వము ఏకీభవిస్తున్నదనీ త్వరలోనే ప్రభుత్వం బిల్లు తేస్తున్నదనీ అన్నారు. అయితే బిల్లు ఎప్పుడు ప్రతిపాదిస్తారో చెప్పాల్సిందిగా శ్రీ గోపాలకృష్ణయ్య కోరారు.

అప్పుడు ముఖ్యమంత్రి జోక్యంతీసుకొని నవంబరు సెషన్ లో బిల్లు తేబోతున్నట్లు చెప్పారు. దానిపై శ్రీ గోపాలకృష్ణయ్య తన ప్రతిపాదన ఉపసంహరించుకున్నారు.

ధాన్యం వ్యాపారం: అనధికార తీర్మానం

బియ్యం, జొన్నలు, చక్కెర, బెల్లం, కూరగాయలు, పాలు మున్నగువాటి క్రయవిక్రయాలను ప్రభుత్వం స్వాధీనపరుచుకొని ప్రజలకు సరసరధరలకు వాటిని అందజేసేందుకు పూనుకోవాలని కోరుతూ సి.డి.ఎల్.ఎఫ్. సభ్యుడు శ్రీ ఎ. రామచంద్రారెడ్డి ప్రతిపాదించిన మరో అనధికార తీర్మానంపై నేడు చర్చ పూర్తికాకుండానే సమావేశము వాయిదాపడింది.

శ్రీరామచంద్రారెడ్డి ధరల పెరుగుదలను ప్రస్తావించి కేవలం వ్యాపారస్తులు హెచ్చరికలకు లొంగే వారు కారనీ కాగా ప్రభుత్వం ఇదమిత్థమైన చర్యలు తీసుకోవాలనీ కోరారు.

ఈ అనధికార తీర్మానంపై చర్చను జులై 14వ తేదీ సాయంత్రం కొనసాగించడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

మలేషియా వివాదానికి ఉధాంట్ కారణమట

ఇండోనీషియా అధ్యక్షుని విమర్శ

జకార్తా, జులై 10

మలేషియా వివాదానికి మూల కారణం ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉధాంటు అని ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో ఆరోపించినట్లు అంటారా వార్తా సంస్థ ద్వారా తెలిసింది.

ఉత్తర బోర్నియోలో పర్యటించిన సమితి పరిశీలకసంఘం కాపించిన అప్రజాస్వామిక సూచన లన్నింటినీ ఉధాంట్ ఆమోదించాడనీ, ఫెడరేషన్ ఏర్పాటయ్యేముందే ఇగిందనీ సుకర్నో అన్నాడు.

పాఠ్య గ్రంథాల్లో కైరాన్ అధ్యాయాలు

తొలగించ దలుస్తున్నట్లు విద్యామంత్రి శ్రీ ప్రబోధ్‌చంద్ర

చండీగఢ్, జులై 10

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ సేవలను ఉగ్గడిస్తూ పాఠ్యగ్రంథాలలోగల అధ్యాయాలనన్నింటిని తొలగించివేయాలని శాసన ప్రభుత్వానికి సూచించబోతున్నట్లు పంజాబ్ విద్యామంత్రి శ్రీ ప్రబోధచంద్ర నేడు వెల్లడించారు.

దాస్ కమీషన్ నివేదికలో సర్దార్ కైరాన్ పైగల విమర్శ దృష్ట్యా ఇది అవసరమనీ కైరాన్ పూజా విధానము తొలగాలనీ శ్రీ ప్రబోధ్‌చంద్ర అన్నారు.

మంచినీటి సౌకర్యం

కరీంనగర్, జులై 10

ఆలూర్, సింగరావుపేట, ఉప్పుమడుగు గ్రామాలలో మంచినీటి బావుల గ్రామ వాలంటీర్ మరియు రక్షణ దళాలు నిర్మిస్తున్నాయి. ఇవి జిల్లా పంచాయతీ సమితిలోని గ్రామాలు.

కామన్వెల్తు నాయకుల సమావేశంలో వెల్లడి

నేడే అయూబ్-టి. టి. కె మంతనాలు

దక్షిణ రొడీషియాలో ప్రాతినిధ్య ప్రభుత్వ స్థాపనకే బ్రిటన్ మొగ్గు

లండన్, జులై 10

అంతర్జాతీయ వ్యవహారాల సమీక్షను నేడు పూర్తి చేసిన కామన్వెల్తు నాయకులు కమ్యూనిస్టు చైనా విస్తరణ కాంక్షను తీవ్రముగా నిరసించారు. మలేషియాకు కామన్వెల్తు రాజ్యాల మద్దతు ఉండగలదనికూడా పలువురు ప్రకటించారు. దక్షిణ రూడేషియాలో ప్రాతినిధ్య ప్రభుత్వము ఏర్పాటునకే బ్రిటన్ కూడా తన అంగీకారాన్ని నేటి సమావేశంలో వెల్లడించింది.

కామన్ వెల్తు నాయకులు అంతర్జాతీయ పరిస్థితుల సమీక్ష పూర్తి చేసిన అనంతరం బ్రిటిష్ మంత్రి ఆర్. ఏ. బట్లర్ ముగింపు ప్రసంగము కావిస్తూ చైనా ఇకపై విస్తరణ విధానాలను అమలుపరుచజాలదు గాని రహస్యంగా తన వారిని ఇతర దేశాల్లోకి ప్రవేశింపజేసే పద్ధతిని బోరుగా సాగించవచ్చునని అనుమానం వ్యక్తపరిచాడు. మలేషియాను బ్రిటన్ పూర్తిగా బలపరుస్తున్నదంటూ ఇతర కామన్ వెల్తు రాజ్యాలుకూడ మద్దతునివ్వాల్సిందిగా కోరాడు. ఆస్ట్రేలియా ప్రధాని రాబర్టు మెజీన్ ఇండియాపై చైనా దురాక్రమణను నిరసించి ఇండో చైనాలో చైనా చర్యల మూలంగా అదేశాన్ని గుర్తించరాదనే తాము నిర్ణయించుకున్నామన్నాడు. అంతర్జాతీయ వాగరళ ప్రవర్తన ఏమాత్రం చైనాలో లేదనీ అటువంటి దేశాన్ని ఎలా గుర్తించాలనీ మెంజీస్ సవాలు చేశాడు. ఎక్కడైనాసరే వర్ణ ద్వేష పద్ధతిని ఆస్ట్రేలియా వ్యతిరేకిస్తుందంటూ దక్షిణాఫ్రికాపై ఆర్థిక దిగ్బంధము పనిచేయదన్నాడు. ఇండోనేషియా దళాలు మలేషియా భూభాగం మీద ఉన్నాయిగాని మలేషియా దళాలు ఇండోనీషియాలో లేనంటూ మెంజీస్ న్యూజీలాండ్ ప్రధానితో పాటు మలేషియాకు మద్దతు ప్రకటించాడు.

బ్రిటిష్ ముంత్రి బట్లరు చర్చను ముగిస్తూ లావోస్‌పై పోలెండు మాదిరి చివట్లు ఆరురాజ్యాల సమావేశం అనంతరం 14రాజ్యాల సమావేశం జరుగుతుందన్నాడు. తాము ఈనెలాఖరుకు మాస్కో వెళ్ళినప్పుడు నిరాయుధీకరణ వ్యవహారాలు చర్చిస్తామన్నాడు. దక్షిణ రొడీషియాలో కేవలం శ్వేత జాతి ప్రభుత్వం ఏర్పడితే బ్రిటన్ పరిగణించదనీ ప్రాతినిధ్య ప్రభుత్వం ఏర్పాటుకే బ్రిటను అనుకూలమనీ బట్లర్ అన్నాడు. ఆఫ్రికా రాజ్యాలకు స్వాతంత్ర్యం లభింపజేయడమే బ్రిటిష్ విధానమన్నాడు. దక్షిణరొడేషియాపై బ్రిటన్ ఒత్తిడి తేజాలదని కూడా ఆతడు చెప్పాడు.

కెనడా ప్రధాని పెర్సన్ సూచించినట్లు లక్యరాజ్య సమితి పోలీసు దళాన్ని ఏర్పాటు చేయడం మంచిదంటూ బట్లర్ ఈ దళం ప్రస్తుతమైతే పైపస్, కాంగోల్లో ప్రయోజనకరం కాగలదన్నాడు.

టాంగనీకా-జాంజిబార్ రిపబ్లిక్ అధ్యక్షుడు జులియస్ నైరేరే పాశ్చాత్య రంగంలో తీవ్రత సడలుతున్న దేమోగాని ఆఫ్రికా రాజ్య వ్యవహారాల్లో అగ్రకూటములు జోక్యం చేసుకొని తీవ్రతను హెచ్చిస్తున్నాయనీ విమర్శించాడు. వైరేరే అలీన విధానకర్త స్వర్గీయ నెహ్రూకు జోహార్లర్పించాడు. కెన్యా నాయకుడు జోమో కెన్యాట్టా, ఘనా అధ్యక్షుడు నుక్రుమా, ఇతర ఆఫ్రికా నాయకులు పాల్గొనేసు వలస రాజ్యతత్వాన్ని విమర్శించారు.

పొగాకు నిల్వల విక్రయానికి విదేశాలతో చర్చలు

రాష్ట్ర శాసన సభలో మంత్రి శ్రీ బలరామిరెడ్డి వివరణ

హైదరాబాదు, జులై 10

రాష్ట్రంలో గల 210 మిలియన్ పౌండ్ల కునిల్వలనుండి దాదాపు 185 మిలియన్ పౌండ్ల పొగాకును ఇంగ్లండ్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, తూర్పు జర్మనీలతో సమాలోచనలు సాగుతున్నాయనీ ఇవి ఫలించవచ్చుననీ రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు తెలియజేశారు.

రాష్ట్రంలో పొగాకు నిల్వల తీవ్రత పరిస్థితిని గురించి ప్రభుత్వదృష్టి నాకర్షిస్తూ శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) తెచ్చిన ప్రతిపాదనపై మాట్లాడుతూ మంత్రి బలరామిరెడ్డి మిగిలిన పొగాకు మార్కెటింగుకు కూడా శాలు వెతుకబడుతున్నట్లు తెలిపారు. ఈవరకే 7మిలియన్ పౌండ్ల పొగాకును కొన్న జపాన్ దేశం మరికొంత పొగాకును, యుగోస్లావియా కూడా కొంత పొగాకును కొనే అవకాశమున్నట్లు ఆయన ప్రస్తావించారు.

శ్రీ గోపాలకృష్ణయ్య రాష్ట్రంలో కోట్లు విలువచేసే పొగాకు నిలువలో ఉన్నదనీ తిరిగి పంటవేయడానికి పొగాకు రైతులకు డబ్బు చేతిలో ఆడుటలేదనీ వివరించారు.

డాక్టర్ సేన్‌కు డబ్లిన్ విశ్వవిద్యాలయ బిరుదు

డబ్లిన్, జులై 10

సమితి ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టరు వినయ రంజన్ సేన్‌కు డబ్లిన్ విశ్వవిద్యాలయం డాక్టరు ఆఫ్ లాస్ గౌరవ బిరుద ప్రదానాన్ని చేసింది.

డబ్లిన్ విశ్వవిద్యాలయ ఛాన్సలరు డాక్టరు ప్రేడరిక్ బోలాండ్ ఈ డిగ్రీని బహూకరించారు. ఈకార్యక్రమానికి డాక్టరు సేన్ సతీమణి హాజరయింది. డబ్లిన్ విశ్వవిద్యాలయం నాలుగువందల సంవత్సరాల నాటిది.

డాక్టరు సేన్ కలకత్తా అక్సఫర్డు విశ్వవిద్యాలయాల పట్టభద్రుడు. భారతదేశ పుత్రుడు ప్రపంచపౌరుడు. ప్రపంచ మానవాళి ఆకలి కడుపుల నడుమంటిన వ్యక్తి అని డాక్టరు బోలాండ్ వర్ణించారు.

కాంగో ప్రధానిగా షోంబే ప్రమాణ స్వీకారం

లియోపాల్డువిల్, జులై 10

మోసేషోంబే నల్లవ ప్రధానిగా నేడు ప్రమాణ స్వీకారం చేశాడు.

షోంబే మంత్రివర్గంలో 10మంది మంత్రులున్నారు. నేడు 8మంది మాత్రం ప్రమాణం స్వీకరించారు.

రాష్ట్రంలో 3 వ్యవసాయ పాఠశాలలు

శాసనసభలో వ్యవసాయమంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 10

హైదరాబాదుకు సమీపంలో గల రాజేంద్రనగర్‌లో భూమి తత్వాన్ని పరిశీలించే లేబొరేటరీని ప్రారంభించుటకు సంకల్పించబడిందని వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి నేటిఉదయం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

1964-65 లో లేబొరేటరీ భవన నిర్మాణం దీనికి అవసరమగు యంత్ర పరికరాల కొనుగోలు జరుగుతుందని 1965-66 లో ఇది పనిని ప్రారంభించగలదని సూచించారు వీరు.

యెమ్మిగనూరులో వ్యవసాయ పాఠశాల ప్రారంభింపబడింది. రాయలసీమ జిల్లాలకు ఉపయోగకరమగు రీతిలో శిక్షణపొందేవారికి ధియరీ మరియు ప్రాక్టికల్స్ బోధింపబడుతున్నాయి. ఇందులో వ్యవసాయ రసాయన శాస్త్రం, నేలల రకాలు, వ్యవసాయ పరికరాలు, పంటల సేద్యం, ఎరువులవాడకం, వివిధ పంటల కలిసి పండించడం, తెగుళ్లు వ్యాధులు, వాటి నివారణ, పశువుల పెంపకం లాంటి అంశాలు ఈ పాఠశాలలో బోధింపబడుతాయి.

కృష్ణాజిల్లా ఘంటశాల వల్లగొండ జిల్లా సూర్యాపేటలో మరో రెండు వ్యవసాయ పాఠశాలలు ఏర్పరచబడుతాయి. ఇవి 1966 జూన్ నుండి ప్రారంభింపబడుతాయి.

ఆంధ్రప్రదేశ్‌లో 257మంది పాకిస్తానీయులు

హైదరాబాద్, జులై 10

ఆంధ్రప్రదేశ్‌లో 257 మంది పాకిస్తాన్ జాతీయులున్నారు. వారివిసా గడువు పూర్తి అయినా యింకా ఈ దేశాన్ని వదలివెళ్ళలేదు లీరితో 118 హైదరాబాదులోను మిగతా వారు జిల్లాలలోను ఉన్నారు.

హోంమంత్రి మీర్ అహ్మదలీఖాన్ నేడు రాష్ట్రశాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ సమాచారాన్ని వెల్లడిచేశారు. విసాకాలం పూర్తి అనాథారతదేశాన్ని వదలివెళ్ళని ఈ పాక్ జాతీయులపై తగుచర్య తీసుకోబడుతున్నదని వీరు చెప్పారు. ఈ పాక్ జాతీయులనుహోంమంత్రిమూడువర్గాలుగా విభజించారు. 1. న్యాయస్థానాల ముందు కేసు లున్నవారు 2. జబ్బు తదితర కారణాలవల్ల తమ విసాగడువును పొడిగించుటకు దరఖాస్తు పెట్టుకున్నవారు 3. భారత ప్రభుత్వం జాతీయతను నిర్ణయించవలసి ఉన్నవారు.

మనదేశానికి వస్తున్న పాకిస్తానీయులు జాతివ్యతిరేక చర్యలు ఏమైనా చేస్తున్నారో లేదో ప్రభుత్వం కనిపెట్టుతున్నదా? అని వేసిన ప్రశ్నకు మంత్రి అవునని సమాధాన మిచ్చారు.

ఫిబ్రవరిలో లావోస్ ఎన్నికలు

మంత్రి మండలి నిర్ణయించినదట

వియంటైన్, జులై 10

లావోస్‌లో ప్రస్తుత ప్రభుత్వం 1962 జెనీవా ఒప్పందాలు ఆధారంగా ఏర్పడినదేగాని రాజ్యాంగరీత్యా ఎన్నికైనదికాదు కాబట్టి లావోస్ జాతీయ అసెంబ్లీకి రాజ్యాంగం ప్రకారం వచ్చే ఫిబ్రవరిలో ఎన్నికలు జరిపించాలని లావోస్ మంత్రిమండలి నిర్ణయించినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పాడు.

నిన్న లావోస్ రాజు సావంగ్ వతానాఅధ్యక్షతన లావోస్ మంత్రులు సమావేశమయ్యారు.

ఉపాధ్యాయుల వేతనాల పెంచాలి

కేంద్ర విద్యామంత్రి చాగ్లా ప్రకటన

బెంగ్లూరు జులై 10

ఉపాధ్యాయుల ఉద్యోగపరిస్థితుల అభివృద్ధిపరచి వారికి భద్రతను కల్పించుటకు తాము పార్లమెంటులో త్వరలో ఒకబిల్లును ప్రవేశపెట్టుతామని కేంద్ర విద్యామంత్రి ఎం. సి. చాగ్లా గతరాత్రి ఇక్కడ తెలిపారు.

మైసూరు ఎజుకేషన్ ఫెడరేషను సమావేశములో ప్రసంగిస్తూ చాగ్లా ఉపాధ్యాయుల వేతనాలను జీవన పరిస్థితులను కాపాడవలసి మన దేశంలో విద్యాస్థాయి పెరుగబోదని ఉపాధ్యాయులకు తాగా వేతనాలుంటేనే ప్రతిభగల స్త్రీ పురుషులు ఈ వృత్తిలోకి ఆకర్షింపబడుతారని శ్రీ చాగ్లా అన్నారు. రాష్ట్రప్రభుత్వము ఉపాధ్యాయుల వేతనాల పెంచడానికి అధిక ప్రాధాన్యాన్ని ఇవ్వాలని కోరారు.

సెన్సు, సాంకేతిక విజ్ఞాన, దేశప్రగతికి మూలం

కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా వివరణ

బెంగ్లూర్, జులై 10

సత్యం మరియు విజ్ఞానానికై విద్యార్థులు అంకితం కావాలని కేంద్ర విద్యా మంత్రి శ్రీ ఎం. సి. చాగా నేడు పిలుపు ఇచ్చారు.

బెంగ్లూర్ విశ్వవిద్యాలయానికి చాగ్లా ప్రారంభోత్సవం చేశారు. విశ్వవిద్యాలయానికి పట్టభద్రానంతర శాఖలను అభివృద్ధి చేయాలని పోస్టుగ్రాజుయేట్ విద్యా సౌకర్యతను హెచ్చించుతుందని అన్నారు. వీరు. ఈ నూతన విశ్వవిద్యాలయం బాగా రాణించాలని కోరారు

మనదేశం ఎదుర్కొనే వివిధ సమస్యల శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని మూఢాచారాలను తప్పుడు అభిప్రాయాలను వదలాలని కోరాడు. నేడు విద్యలో సైన్సు సాంకేతిక శాస్త్రం ప్రధాన అంశాలుగా మారాయని ఇవి దేశ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడగలవని శ్రీ చాగ్లా వివరించారు, సోషలిజమనేది ఉత్పత్తిని అధికంగా సమృద్ధిగా చేస్తేనే సాధ్యం కాగలదు ఇది సమాజాన్ని మార్చగలదు. సాంకేతిక విప్లవంవల్ల మన దేశం లాభాన్ని పొందాలి అని కోరారు వీరు.

జపాన్ ప్రధాని ఇకెడా

టోకియో, జులై 10

జపాన్ ప్రధాని హయాటో ఇకెడా మరో రెండు సంవత్సరాలు ప్రధానిత్వాన్ని నిర్వహిస్తారు. వీరు జపాన్‌ను పరిపాలిస్తున్న అధికార పార్టీ "లిబరల్ డెమొక్రటిక్ పార్టీ" అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

నెహ్రూ స్మారక నిధి

గోలకొండ పత్రిక "నెహ్రూ స్మారక నిధి" విరాళాల సేకరణకు నిర్ణయించింది. ఈ నిధికి విరాళాలు ఒక రూపాయికి తక్కువ కాకుండా పంపాలి. మా పత్రికకు చేరిన విరాళాలు వారం వారం "కేంద్ర నిధి"కి పంపబడుతాయి. పాఠకులు, ప్రజలు సహకరించి ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము.

విరాళాలు పంపినవారి పేర్లు పత్రికలో ప్రచురించబడుతవి.

ఇట్లు,

సంపాదకుడు.

నేటి రాత్రి
విక్రమ్ ప్రొడక్షన్స్:
తెనాలి రామకృష్ణ
రా: నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, భానుమతి, జమున
నిర్మాత, దర్శకత్వం: బి. ఎస్. రంగ.
కమల్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
—నవయుగ.

2వ వారం!
శామ్యుల్ ఫ్రాన్సిస్టన్:
ఎల్ సిడ్
EL CID
రా: చార్ల్‌టన్ హెస్టన్, సోఫియా లారెన్.
ఆటలు: 2-30, 6-00, 9-30.
ప్రవేశరుసుము: రు. 3-50, 3-00. 1-50, 0-70 న. పై.
కాంప్లిమెంటరీలు చెల్లవు.
మెట్రో న్యూస్ (విదేశీవార్తల) లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అంత్య క్రియల పూర్తి చిత్రం చూపించబడుచున్నది.
ప్లాజా - సికింద్రాబాద్
ఫోన్: 78655

నేటి రాత్రి
జూపిటర్ వారి:
మర్మయోగి
నటవర్గం: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, కాంతారావు, గుమ్మడి, మీనాకుమారి, లీలావతి,
దర్శకుడు: బి. ఏ. సుబ్బారావు
సంగీతం: ఘంటసాల
రీగల్ జగత్
హైదరాబాద్ సైదాబాద్
ఆటలు: 2-30 6-00, 9-30.
—ఈస్టిండియా విడుదల

3వ వారం!
రాజలక్ష్మి ప్రొడక్షన్స్:
బందిపోటు
(తెలుగు)
రా: యన్. టి. రామారావు, రాజనాల, రమణారెడ్డి, రేలంగి.
రాహత్ మహల్
(ముషీరాబాద్) హైదరాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30

5వ సంయుక్త వారం
నవకళా నికేతన్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు:
"బాద్‌షా"
పాటలు, నృత్యములు గేవాకలర్‌లో
రా: దారాసింగ్, నిమి, తివారి, కుమారి రాణి, కుముద్ త్రిపాఠి
క్రిష్ణా మినర్వా
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్.

48వ వారం, మీ అభిమాన నటులు
మీ అభిమాన నటీనటులు
బసంత్ సెలెక్టు
హైదరాబాద్ లోలాంగ్
ఆటలు: 2-30, 6-15, 9-30
—శ్రీ ఫిలింస్.

చాంద్ర క్రోధి సం॥ ఆషాఢ శు॥ విదియ
ఉ 10-37 పుష్యమి ఉ 5-51
ఉపరి ఆశ్లేష తె 4-0
సా వ 5-40 మొ: 7-9 వరకు
(శాలివాహన శకము: 20-4-1886
11-7-1964 శనివారం

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

11 జులై 1964
శని వారము

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు-హిందీ

—×—

కేంద్ర ప్రభుత్వమునకు సంబంధించిన అన్ని ఉద్యోగాల పోటీ పరీక్షలలో పాల్గొను అభ్యర్థులు ఇంగ్లీషుతో పాటు హిందీలోగూడ సమాధానాలు వ్రాయవచ్చునని కేంద్ర ప్రభుత్వము నిర్ణయించినది. ఈ నిర్ణయము యెంతమాత్రము సముచిత మైనది కాదు. ఇందువలన హిందీ మాతృభాష కాని ప్రాంతాలకు అపారమైననష్టము కలుగుచున్నది. అఖిల భారత ఉద్యోగాలలో ముఖ్యముగా అడ్మినిస్ట్రేటివ్, పోలీసు సర్వీసులలో దక్షిణరాష్ట్రాలవారు తగినంత మంది నియమింపబడుట లేదను అసంతృప్తి వ్యాపించి యున్నది. ఇటువంటి పరిస్థితులలో ప్రస్తుత నిర్ణయము యీ అసంతృప్తిని మరెన్ని యోరెట్లు హెచ్చించగలదని వేరుగా చెప్పవలసిన పనిలేదు. హిందీని ఇంగ్లీషుతో పాటు అధికార భాషగా యెన్నుకొనినంత మాత్రాన తక్షణమే యీ నిర్ణయము చేయవలసిన ఆవశ్యకత ఏమియు గోచరించుట లేదు. ఇంకను కొన్ని సంవత్సరాలు ఇంగ్లీషునే అధికార భాషగా నుంచవలెనని అభ్యర్థిరుల అభిప్రాయ మైయున్నది. హిందీ మాతృభాష కాని రాష్ట్రాలవారిఆమోదము లభించనంతవరకు హిందీని ప్రవేశపెట్ట గూడదని స్వర్గీయ శ్రీ జవహర్ లాల్ పలుమార్లు చెప్పియున్నారు. ప్రస్తుత నిర్ణయము యిందుకు విరుద్ధముగా నున్నది. ఇదిమిక్కిలి విచారకరమయిన సంగతి.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో కొందరు హిందీలో వ్రాయవచ్చునని నిర్ణయించుట వలన యెన్ని యో అవకతవకలుజరుగు అవకాశాలు కనుపించు చున్నవి. మాతృభాష హిందీఅయినవారు తప్పక అందులోనే వ్రాయగలరు. తత్ఫలితముగా వారికి ప్రత్యేక సదుపాయము కలిగి యెక్కువ గుణములను సంపాదించు అవకాశము లభించుచున్నది ఈ వ్యత్యాసమును తొలగించుటకు తగిన మార్గాలను అన్వేషించుట జరుగగలదని చెప్పబడినది. కాని యీ వ్యత్యాసమును దృష్టిలో నుంచుకొని ఇంగ్లీషులో వ్రాసిన వారికి తులనాత్మక మయిన ప్రయోజనమును సమకూర్చుట సాధ్యముకాని కార్యము. యిది కేవలము హిందీ మాతృభాష కానివారి కండ్లనీళ్లుతుడుచుటకు మాత్రమే చేసిన వాగ్దానము. హిందీభాషను దొడ్డిదారి సండి తీసుకొనివచ్చుటకు పన్నినపన్నుగడ యిదియని కొందరు భావించినచో ఆశ్చర్యపడ వలసిన పని లేదు. కేంద్రప్రభుత్వము యీ విషయములో చాల తొందర పడినది. ఈ తొందర పాటు మిక్కిలి విచారకరమైనది.

తొందరపడిచేసిన యీ నిర్ణయము వలన కలుగు నష్టమును నివారించుటకు రెండే మార్గములున్నవి. మొదటి మార్గము హిందీతో పాటు రాజ్యాంగములో పేర్కొనిన భాషలన్నిటిలోను సమాధానాలు వ్రాయుటకు అవకాశాలు కలిగించుట; రెండవమార్గము వివిధ భాషలు మాట్లాడువారి జనాభానిష్పత్తి దృష్ట్యా అఖిల భారత ఉద్యోగాలలో తగిన స్థానాలను కేటాయించుట. ఈరెండు మార్గాలు గూడ ఆచరణ యోగ్యాలుగా కనుపించుట లేదు. అందుచేత హిందీభాషలో సమాధానాలు వ్రాయు అవకాశమును సత్వరమే తొలగించి అన్నిప్రాంతాల వారు ఇంగ్లీషులోనే సమాధానాలు వ్రాయవలెనని నిర్ణయించుట దేశశ్రేయస్సుకు అనుగుణమయిన పద్ధతి. కేంద్ర ప్రభుత్వము ఈ నిర్ణయమును వెంటనే మార్చగలదని ఆశించుచున్నాము. హిందీపట్ల చూపిన ఈ విచక్షణ శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి వంటి వారు ప్రధాన మంత్రిగా నున్నప్పుడు జరుగవలసిన పని కాదు. దక్షిణ రాష్ట్రాలనాయకులతో అత్యంత సన్నిహితముగా నున్నారని చెప్పబడు శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి గారి అధ్వర్యమున ఇటువంటి నిర్ణయము జరుగుట సముచితము కాదు. అందుచేత తొందరపడి చేసిన యీ నిర్ణయమును తక్షణమే మార్చుకొనుట జరుగగలదని ఆశించుచున్నాము.

—

జీడిపప్పు ఎగుమతులు

హెచ్చు విదేశ మారక ద్రవ్యం ఆర్జన

న్యూఢిల్లీ, జులై 10

జీడిపప్పుల ఎగుమతుల ద్వారా 1964 మే నెలలో భారత దేశానికి హెచ్చు విదేశీ మారక ద్రవ్యం లభ్యమయింది. ఆ నెలలో భారత దేశము నుంచి రూ-288 లక్షల విలువయిన జీడిపప్పు విదేశాలకు ఎగుమతయింది. నిరుడు అదేనెలలో ఎగుమతయిన జీడిపప్పు విలువ రూ. 228 లక్షలు.

ఈ యేడాది మొదటి అయిదు నెలలలోనూ మనదేశంనుంచి మొత్తం రూ- 921 లక్షల విలువయిన జీడిపప్పు ఎగుమతి అయింది. విదేశాలలో జీడిపప్పునకు హెచ్చుధర పలుకుతున్నందున, నిరుడు మొదటిఅయిదు నెలలలో కన్న యీ యేడాది మొదటి అయిదు నెలలలోనూ యీ ఎగుమతుల ద్వారా రూ- 88 లక్షలు అధికంగా లభ్యమయింది.

అమెరికా, సోవియట్ రష్యా, తూర్పుజర్మనీ, బ్రిటను, ఆస్ట్రేలియా, పశ్చిమజర్మనీ, కెనడా, జపాన్, నెదర్లాండ్సు, ఫ్రాన్సు, పోలండ్ దేశాలు మనదేశంనుంచి జీడిపప్పును దిగుమతి చేసుకుంటున్నాయి.

—

నౌకాయాన పటాల తయారీ

న్యూఢిల్లీ, జులై 10

డెహ్రాడూన్‌లోని నౌకాదళ పటాల తయారీ కార్యాలయం దేశంలోని యించుమించు అన్ని పెద్ద, చిన్న రేవులను సర్వేచేసి, నౌకాయానానికి ఉపయోగించే పటాలను తయారు చేసింది.

భారతదేశపు సముద్రతీరం నిడివి దాదాపు నాల్గువేల మైళ్ళు. దాదాపు 1,48,000 చదరపుమైళ్ళ విస్తీర్ణాన్ని సర్వేచేయడం అతి క్లిష్టమయిన వ్యవహారమే. నౌకాదళ పటాల తయారీ కార్యాలయం అధునాతన ఎలక్ట్రానిక్ సాధనాలతో యీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించింది. నౌకాయానానికి ఉపకరించే పటాలను ఈ ఒక్క కార్యాలయమే తయారు చేస్తుంది.

....—

ఆజంపూరా మిడిల్ స్కూలులో వనమహోత్సవం

హైదరాబాదు, జులై 10

వనమహోత్సవ సందర్భము వ ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల ఆజంపూర నం. 2లో ప్రధానోపాధ్యాయులగు శ్రీ డి రామారావు యం. ఏ. బి. ఇడి-గారిఆధ్వర్యమున 9-7-64న విద్యార్థులు అమితోత్సాహముతో వనమహోత్సవ ప్రాముఖ్యము వృక్షముల వుపయోగము, మానవుల కర్తవ్యమును గురించి ఉపన్యాసము నిచ్చిరి. జాతీయ గీతముతో కార్యక్రమము ముగిసినది.

విమానాలలో గుర్రాల ప్రయాణం

న్యూఢిల్లీ, జులై 10

గుర్రాలను విమానంమీద రవాణా చేయడం అనే పన్నెండు సంవత్సరాలనాడు ఆరంభమైంది. డచ్ విమానాల సర్వీసు కె. ఎల్. ఎం వారు నాటినుంచి సుమారు వెయ్యి గుర్రాలను తమ విమానాలలో చేరవేశారు. దీనితో జంతువుల రవాణా సమస్యలపై ప్రత్యేకశ్రద్ధ, శిక్షణఅనేది పెంపొందింది.

ఈ గుర్రాలలో కొన్ని చాలా విలువగలవనడంలో సందేహములేదు ఒకటి, రెండింటిధరీదు 50,000 పౌనులకు పైగావుంది. అందువల్లనే వానికి విమాన ప్రయాణాన్ని ఏర్పాటు చేశారు. విమానంలో ఈ గుర్రాలను వుంచే పెట్టెలను, గుర్రానికి ఏవిధమైన లెబ్బతగులని పద్ధతితో తయారుచేశారు విమానంలోపలికి గుర్రం వెళ్ళేటప్పుడు దానికి వింతగా కనిపించేదేమీలేకుండా ప్రయాణమార్గాన్ని ఏర్పాటుచేశారు. విమానంలోకి చేరినతర్వాత, ప్రయాణము సుకరంగా జరగడానికి అన్ని వసతులు సమాకూర్చారు.

వీనిప్రయాణంలో గుర్రాలడాక్టరు కూడా విమానంలో వున్నప్పటికీ, వైమానికులుకూడా పశుచికిత్సలో శిక్షణ పొందినవారుగా వున్నారు. జంతువుల ప్రయాణపద్ధతులు, ఏర్పాట్లు, విమానంలో వున్నప్పుడు జంతువుల ప్రవర్తన, వానిని అదుపుచేయడం వగైరాలకు విశ్వవిద్యాలయ ఆచార్యుల సలహాతో ప్రయాణ నిబంధనలు నియమాలుకూడా రూపొందించారు.

విమాన ప్రయాణంలో ఇంజను నుంచివచ్చే "హమ్" అనే ధ్వని వల్ల చాలా జంతువులు నిలకడగా, శాంతముగా వుంటాయి. అయితే విమానాశ్రయంనుంచి విమానం బయలుదేరేటప్పుడు, విమానం దిగేటప్పుడు మాత్రం కొన్ని గుర్రాలు బెదరడము సహజం. అందువల్ల గుర్రాలతో ప్రయాణముయ్యే విమానం ఎగురడంలోను, దిగడములోను తాపీఅయిన పద్ధతులను అనుసరించవలసివచ్చింది. అయినప్పటికీ కొన్నిజంతువులు కంగారు పడడం సహజం. ఇలాంటిది సమస్యల పరిష్కారానికిగాను వైమానికులకు ప్రత్యేకమైన శిక్షణ ఏర్పాట్లు చేశారు.

గుర్రాలకు సేవకులుగా విమానములో వుండేవారికి అయిదురకాలశిక్షణను ఏర్పాటుచేశారు. మొదటివారం డచ్ విశ్వవిద్యాలయం పశుచికిత్సా కేంద్రంలో వుంటారు. జంతువులకు తగిలేగాయాలు, వానిచికిత్సా పద్ధతులు, రోగలక్షణాలు తెలుసుకొనడం వంటివి ఇక్కడ వీరు నేర్చుకుంటారు. అవసరమైనప్పుడు ఇంజెక్షనులు ఎలా ఇవ్వాలో తెలుసుకుంటారు. రెండవ వారంలో తెరిగిపోయిన జంతువులను ఎలా అదుపుచేయాలో నేర్చుకొంటారు. మూడవవారంలో డచ్ పశురవాణా సంస్థకు వెళ్ళి జంతువులను విమానాలలో ఎక్కించేపద్ధతులు గ్రహిస్తారు. నాల్గవ వారం ఉట్రెచ్‌లోని గుర్రపుపందెములు కేంద్రానికివెళ్ళి గుర్రాలు, వానిరకాలు వానిని అదుపుచేసే పద్ధతులలో తర్ఫీదు పొందుతారు

....—

ఇంజనీరింగ్ సామగ్రి ఎగుమతుల పెంపుదల

1938లో 18.45 కోట్ల మేరకు ఆశ

కలకత్తా, జులై 10

ఇంజనీరింగ్ సామగ్రిని ఎగుమతిచేసినందువల్ల 1938లో లభించిన ద్రవ్యం 48 శాతం హెచ్చింపునుసూచిస్తున్నది. 1962 లో ఈ ఆదాయ 9.87 కోట్లు ఉండగా 1963 లో 18.45 కోట్లు ఉన్నది.

ఇంజనీరింగ్ సామగ్రి ఎగుమతుల వ్యవహారాల మండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. కిర్లోస్కర్ నిన్న ఈసంగతి విలేఖరులకు తెలియజేశారు

1964 మొదటి 5 నెలల్లో ఇంజనీరింగ్ సామగ్రి ఎగుమతుల విలువ 541.15 లక్షలుంది. కిందటేడు ఈ వ్యవధిలో ఎగుమతుల విలువ రు. 397.11 లక్షలుండెను.

....—

ఉత్తర వీట్నాంకు చైనా సైనిక సహాయం

రహస్యంగా రైళ్ళలో చేరవేత

సైగాన్, జులై 10

ఉత్తర వియట్నాంకు అత్యధికంగా సైనిక సహాయాన్ని చైనా హెచ్చిస్తున్నదని దక్షిణ వీట్నాం ప్రభుత్వము అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు అధికారపూర్వకంగా ఆరోపణఅందజేసింది.

నీలువేసబడిన రైలుబళ్ళలోగీల్లోరైలు మార్గంద్వారా ఈ ఆయుధసహాయము చైనానుండి ఉత్తర వీట్నాంకు చేరవేయబడుతున్నదట. ఈ బోగీలపై కూడా "సివిలియన్ సామగ్రి" అని లేబిల్ ఉంటుందట. ఈసామగ్రిని తనిఖీచేసేందుకు కంట్రోల్ కమిషన్ పరిశీలకులకు కూడా అనుమతి ఇవ్వబడం లేదు.

హైద్రాబాదులో 'కేర్' ప్రతినిధి జెరీ లూయిస్

ఇండియాలో "కేర్" డిప్యూటీ అధికారిగా ప్రమోషన్

వాషింగ్టన్, జులై 10

ఆంధ్రప్రదేశ్‌లో "కేర్" ప్రతినిధిగా ఉంటున్న జెరీలూయిస్‌కు ఇప్పుడు ఇండియాలో "కేర్" సంస్థ డిప్యూటీ అధికారిగా ప్రమోషన్ వచ్చింది.

అమెరికా కాంగ్రెసు (పార్లమెంటు)లో ఒక సభ్యుడు శ్రీ లూయిస్ "బాలభాగా, చక్కనికృషి" చేశారని ప్రశంసించారు.

కాలిఫోర్నియా ప్రతినిధి కోగ్ హోజ్జర్ సోమవారం నాడు కాంగ్రెసులో శ్రీ లూయిస్ ఆంధ్రప్రదేశ్‌లో 1962 నుంచి కేర్ ప్రతినిధిగా ఉంటూ అత్యంత విజయవంతంగా కృషిచేశారని ప్రశంసించారు. శ్రీ లూయిస్ మొదట 2,00,000 మంది బడిపిల్లలకు మధ్యాహ్నభోజన కార్యక్రమంలో తోడ్పడటం ప్రారంభించారని శ్రీ హోజ్జర్ అన్నారు.

"ఆయన యెంత జయప్రదంగా ఈ కృషి కొనసాగించారంటే ఒక సంవత్సరం నిండేలోగా ఈ భోజన కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్‌లో 9.52,000 మంది బడిపిల్లలకు లభించింది." అని కాంగ్రెసు సభ్యుడు హోజ్జర్ చెప్పారు.

ఇండియా మొత్తంమీద 70 లక్షల మంది బడిపిల్లలకు మధ్యాహ్న భోజన కార్యక్రమంలో "కేర్" సంస్థ సహాయ పడుతున్న విషయం కూడా శ్రీ హోజ్జర్ పేర్కొన్నారు.

తనకు ఇట్లా యితరుల సంక్షేమం పట్ల ఆసక్తి కలగ చిన్ననాడు నేవిలో రిజర్వు ఆఫీసర్‌గా ఉన్నరోజుల్లో ప్రారంభమైందని శ్రీ లూయిస్ చెబుతారు. అప్పట్లో శ్రీ లూయిస్‌కి యు. ఎస్. ఎస్. క్రైస్ కాస్టిల్ నౌకలాలూకు ప్రజలకు, ప్రజల కార్యక్రమ నిర్వహణ బాధ్యత అప్పగించబడిది. అమెరికన్ నేవీ సిబ్బంది యితర దేశాలలో పర్యటనలో ఉండగా ఈ స్వచ్ఛంద సహాయ కార్యక్రమం నిర్వహిస్తారు

...—

అనుబంధ ఆహారాల ఉత్పత్తి పెంపుదల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు

న్యూఢిల్లీ, జులై 10

పళ్లు, కాయగూరలు, పాలు, మాంసం, కోడిగుడ్లు, చేపలు మొదలైన వాటి ఉత్పత్తిని పెంపొందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకుటున్నాయి. పైవస్తువులు పుష్కలముగా లభిస్తే, అత్యవసర ఆహార సరుకుల ధరలు అదుపులోవుంచడానికి అవకాశంవుంటుంది తద్వారా ఆహారకొరత తీరడమేగాక ప్రజలకు సమతుల్యాహారం లభిస్తుంది. కేంద్రము తయారుచేసిన పథకం న్యూఢిల్లీలో జూన్ 24 నుంచి 26 వరకూ జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో ముఖ్యమంత్రులకు అందచేయబడింది. ఈవిషయమై చర్చలుకూడాజరిగాయి.

ఆ చర్చలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వాలు తమ పథకాలను ఈ నెల 31 వ తేదీలోగా కేంద్రప్రభుత్వానికి అందచేయాలి. ఆపథకంఅమోదించేలోగా ప్రాథమిక ఏర్పాట్లుచేయాలని రాష్ట్రప్రభుత్వాలకుసూచించారు పై అంశాలకు సంబంధించిన కొన్నిపథకాలు తృతీయ ప్రణాళికలోచేర్చారు. రాష్ట్రప్రభుత్వాలు యీపథకం నిర్వహణకు స్వంతవనరులనుంచి సమకూర్చుకోజాలని ధనం కేంద్రం యివ్వగలదు.

.....

షాబాద్ జిల్లాపరిషత్ హైస్కూలు

విద్యార్థిసంఘం ఎన్నికలు

హైదరాబాద్, జులై 10

చేవెళ్ల తాలూకా షాబాదు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థి సంఘానికి ఈసంవత్సరం కింది అభ్యర్థులు ఎన్నుకోబడ్డారు:

ప్రెసిడెంట్‌గా బి. సేవప్ప (11 వ తరగతి) పశ్రీగిరంగా యెన్నుకోబడ్డాడు.

(ప్రధాన కార్యదర్శి: డి. రాములు 11 వ తరగతి). సహాయ కార్యదర్శి: ఎ. లింగప్ప [9 వ తరగతి]. క్రీడా కార్యదర్శి: డి పండరి (11 వ తరగతి) సాంస్కృతిక కార్యదర్శి ఎన్. వజ్రలింగం [10 వ తరగతి]. సాహిత్య కార్యదర్శి: జె. యాదయ్య (11 వ తరగతి), గ్రంథాలయ కార్యదర్శి: ఎస్. కాయన్న (10 వ తరగతి), ఆరోగ్యశాఖకార్యదర్శి: పి. అంజిరెడ్డి 7 వ తరగతి), విద్యార్థినుల ప్రతినిధి: అఖ్తర్ ఉన్నిసా 11 వ తరగతి).

విద్యార్థి సంఘం హితవరులు: శ్రీ జె. కృష్ణమోహన్ (సహాధ్యాపకులు, శ్రీ ఎస్. కృష్ణమూర్తి [తెలుగు పండితులు].

సాంఘిక సంక్షేమ కార్యక్రమాల అజ్మాయిషీ

ప్రాంతీయ అజ్మాయిషీ కార్యాలయాల స్థాపన

న్యూఢిల్లీ, జులై 10

దేశంలోని సంక్షేమ కార్యక్రమాల పరిమాణాలను పెంపొందించడానికి కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ ఐదు ప్రాంతీయ అజ్మాయిషీ కార్యాలయాలను నెలకొల్పనున్నది.

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ సహాయం పొందే సంస్థలు, కార్యక్రమాల ప్రగతిని ఆ కార్యాలయాధిపతులు అజ్మాయిషీ చేస్తారు. సలహాలు యిస్తారు అనుభవజ్ఞులూ, అర్హులూ అయిన ఆఫీసర్ల ఆధిపత్యం క్రింద ఆ కార్యాలయాలు పనిచేస్తాయి. సమీక్షా సంఘాలు చేసిన సూచనల మేరకు కేంద్ర సంస్థ కార్యక్రమాలు చతుర్థ ప్రణాళికా కాలంలో పటిష్ఠం చేయాలని కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ సమావేశంలో నిర్ణయించారు. ఆ సమావేశం మంగళవారంనాడు ముగిసింది.

విరాళపద్ధతిపై బాలోద్యానాలు, కుటుంబ సలహా కేంద్రాలు, గ్రామగృహిణులకు గృహసంక్షేమము లో శిక్షణ, శిశుసంరక్షణ, పోషణ, కుటుంబ నియంత్రణ మొదలైన కొత్త కార్యక్రమాలు సూచించారు

దేశంలోని సాంఘిక సంక్షేమకార్యక్రమాల మదింపు చేయడానికి సమీక్షా సంఘాల్ని నెలకొల్పాలని, జవానులకుటుంబాల సంక్షేమానికి ఉభయతాలా వాటా భరించే నిధులను సడలించాలనీ ఈ సంస్థ నిర్ణయించింది.

....—

ప్రథమచికిత్సపై డాక్యుమెంటరీ చిత్రం

న్యూఢిల్లీ, జులై 10

ఫిల్మ్స్ డివిజన్ ప్రథమ చికిత్సపై కొత్తగాతీసిన డాక్యుమెంటరీ చిత్రం ఈనెల దేశవ్యాప్తంగా విడుదల కానున్నది. అత్యవసర పరిస్థితులలో ఏదయినా ప్రమాదం సంభవించిన చికిత్సమయాలలో ప్రథమచికిత్స ఎలా చెయ్యాలో ఈ చిత్రంలో వివరించబడింది. సభాలలో సరియైన వైద్య సహాయం అందచెయ్యడంమూలముగా ప్రాణ సంరక్షణ యెలా సాధ్యమవుతుందో ఈ చిత్రంలో వివరించడము జరిగింది.

—

వాణిజ్య వ్యవహారాల మండలి

శ్రీ మనూభాయి షా అధ్యక్షతన పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, జులై 10

1962 మేలో యేర్పాటైన వాణిజ్య వ్యవహారాల మండలిని 22 సభ్యులతో పునర్నిర్మించిరి ఈ మండలికి వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా అధ్యక్షుడుగా నూ, వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి ఉపాధ్యక్షుడుగానూ వుంటారు.

సభ్యులు: ఇండియన్ ఛేంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమాఖ్య అధ్యక్షుడు -హోదామీద సభ్యుడు- ఎసోసియేటెడ్ ఛేంబర్స్ అండ్ కామర్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు -హోదామీద సభ్యుడు-, భారత ప్రభుత్వంచే నియమింపబడిన వాణిజ్యం పరిశ్రమలు, ఆర్థిక శాస్త్రవేత్తలు, యితరులకు ప్రాతినిధ్యం వహించే 12 మంది అనధికారసభ్యులు, విదేశీయాగమ్రతిత్వశాఖ సెక్రటరీ జనరల్, వాణిజ్యశాఖ కార్యదర్శి, ఆర్థికశాఖ -ఆర్థిక వ్యవహారాల విభాగం- కార్యదర్శి, ప్రణాళిక సంఘకార్యదర్శి, ఆహార, వ్యవసాయశాఖ కార్యదర్శి -వ్యవసాయ విభాగం-, వాణిజ్యశాఖలో సంయుక్త కార్యదర్శి -సభ్యుడు కార్యదర్శి-

—....

భారతీయ వార్తాచిత్రం

బొంబాయి, జులై 10

ఈనెల 10 వ తేదీన దేశవ్యాప్తముగా విడుదల అయిన భారతీయ వార్తా చిత్రంలో న్యూఢిల్లీలో యూనిట్ ట్రస్టు పథకానికి కేంద్ర ఆర్థిక మంత్రిచే ప్రారంభోత్సవము. కేంద్ర మంత్రిగా శ్రీమతి ఇందిరా గాంధీ పదవీస్వీకార మహోత్సవము ఆస్ట్రేలియా పార్లమెంటరీ ప్రతినిధి వర్గం ఢిల్లీ సందర్శనం తాలూకు దృశ్యాలు చూపారు

ఈ వార్తాచిత్రంలో కలకత్తాలో భారతీయ భాషాధ్యయనం నిమిత్తము ఏర్పాటైన అశుతోష్ సంస్థకు ప్రారంభోత్సవం, అశుతోష్ ముఖర్జీ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనస్మారకార్థం ప్రత్యేక తపాలా బిళ్ళల జారీ, పూనాలో సైనిక శరీర శిక్షణ దళాల వార్షికోత్సవం మహానదిపై వంతెనకు ప్రారంభోత్సవం తాలూకు దృశ్యాలు కూడా చేర్చారు. ఇందులో భారత ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ ఆల్జీరియాపర్యటనతాలూకుదృశ్యాలు కూడా చూపారు.

ఇండియా కార్ల పరిశ్రమ

అమెరికానుంచి మూడు కొత్త అప్పులు

న్యూఢిల్లీ, జులై 10

అమెరికా ప్రభుత్వం ఇండియాలో కార్ల పరిశ్రమాభివృద్ధి నిమిత్తము మూడుఅప్పులు ఇవ్వటానికి అనుమతి ఇస్తున్నట్టు మంగళవారంనాడు ప్రకటించింది. ఈ మూడు అప్పులమొత్తం 87.8 మిలియన్ల డాలర్లు. ఇండియాలో కార్లు తయారుచేసే పరిశ్రమల విస్తరణకు, యంత్రాల ఆధునికీకరణకు, వాటి పెపీ ఇంజనీరింగుశక్తిని పెంపొందించుకోటానికి ఈ ఋణాలు ఉపయోగపడతాయి.

ఇండియాలో ఏటా తయారయే ట్రక్కుల సంఖ్యను మరి 10,600 పెంచటానికి జస్సుల; లారీలఇంజన్లను మరి 15,000 ఎక్కువ తయారుచేయడానికి కావలసిన యంత్రాలను కొనటానికి, 24 బోవెల్ యంత్రాలుకొనటానికి ఈ అప్పులధనం వినియోగించబడుతుంది.

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ -యు ఎస్ ఏ ఐ డి.- ద్వారా ఇవ్వబడే ఈఅప్పులలో రెండు-నీటిమొత్తం 26మిలియన్ల డాలర్లు-హిందూస్తాన్ మోటార్సు లిమిటెడ్ సంస్థకీ,మరొక అప్పు -11.8 మిలియన్ల డాలర్లు- టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ సంస్థ -టెల్కో- కీ ఇస్తున్నారు. ఇండియా రక్షణకూ, ఆర్థికాభివృద్ధికికూడా ముఖ్యావసరమగు ఆటోమొబైల్ -కార్ల- పరిశ్రమకు అమెరికానుంచి పెద్దఎత్తున సహాయం లభించింది. ఇదివరలో నాల్గుఋణాలు -మొత్తం 40 మిలియన్ల డాలర్లు- టెల్కో సంస్థకీ, హిందూస్తాన్ మోటార్సు సంస్థకీ ప్రీమియరు ఆటోమొబైల్సుసంస్థకీ, ఇవ్వబడినాయి. భారతప్రభుత్వానికి ఇదివరలో అమెరికా అభివృద్ధి పరపతినిధినుంచి కార్ల భాగాలు తెప్పించుకొనేనిమిత్తం 88.1 మిలియన్ల డాలర్లకు రెండుఅప్పులు లభించాయి. ఇవాళ, ఏవధకానికి ముడిపెట్టకుండా అమెరికా తన అభివృద్ధి సహాయసంస్థ -ఏ. ఐ. డి.- ఎగుమతి-దిగుమతి బ్యాంకుద్వారా ఇచ్చిన కొన్నిఅప్పుల బాపతు ధనాన్నికూడా భారత ప్రభుత్వం కార్లపరిశ్రమకు కావలసిన ముడిపదార్థాలు, కార్ల భాగాలు వగైరా తెప్పించుకోటానికి వినియోగించుకొన్నది.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
డ్రైనేజ్ డివిజన్, ఎమ్. సి. హెచ్.

టెండర్ నోటీసు

1. దిగువ నుదాహరించిన సి. ఐ. మరియు ఎస్. డబ్ల్యు వస్తువుల సప్లయికొరకు కమీషనర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పద్దుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పత్తర్‌గట్టి బ్రాంచిలో కోరబడిన డిపాజిట్ పైకం చెల్లించి చలాన్‌తో నిర్ణీత ఫారంలో సీల్డు టెండర్లు 20-7-64 సా॥ 4-00 గం. వరకు అందజేయవలెను.

2. టెండర్ ఫారములకు దరఖాస్తులు 18-7-64 వరకు తీసుకోబడును. టెండర్ ఫారముల ఖరీదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, పత్తర్‌గట్టి బ్రాంచిలో చెల్లించి చలాన్ పంపే యెడల టెండర్ ఫారములను దిగువ పట్టిక చేసినవారి కార్యాలయంనుండి 10-7-64 నుండి 18-7-64 వరకు పొందవచ్చును.

ఏ విధమైన కారణము చూపకుండ ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు అంగీకరించుట లేక నిరాకరించుటకు మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి సంఘానికి హక్కుగలదు.

వరుస సంఖ్య	వివరములు	అంచనా పైకం రు.	ధరావతు పైకం 2½% రు.	టెండర్ షెడ్యూల్ ఖరీదు రు.
I.	ఎస్. డబ్ల్యు. వస్తువులు			
ఎ)	4" డయామీటర్ ఎస్. డబ్ల్యు. పైప్స్ 10,000			
బి)	8" డయామీటర్ ఎస్ డబ్ల్యు. పైప్స్ 2,000			
సి)	6"×4" ఎస్. డబ్ల్యు. పై. జక్షన్స్ 500	48,870/-	1084/-	8/-
డి)	6"×4" ఎస్. డబ్ల్యు. సేడల్ పీసెస్ 200			
II.	సి. ఐ. వస్తువులు			
ఎ)	సి. ఐ. మాన్‌హోల్ కవర్ మరియు ఫ్రేమ్ మీడియంటైప్- 3 CWTS 400			
బి)	సి. ఐ. మాన్ హోల్ కవర్ మరియు ఫ్రేమ్ హెవీ టైప్ 4 3/4 CWTS 800			
సి)	సి. ఐ. మాన్‌హోల్ కవర్ మరియు ఫ్రేమ్‌లైట్ టైప్ 25			
డి)	4" డయామీటర్ సి.ఐ.సాయిల్ ప్లగ్ బెండ్స్ 25			
ఇ)	4" డయామీటర్ సి. ఐ. సాయిల్ ప్లెయిన్ బెండ్స్ 25			
ఎఫ్)	6" డయామీటర్ సి. ఐ. సాయిల్ ప్లగ్ బెండ్స్ 50	1,21,696/-	3042/-	5/-
జి)	6" డయామీటర్ సి.ఐ సాయిల్ ప్లెయిన్ బెండ్స్ 50			
హెచ్)	4" డయామీటర్ సి. ఐ. సాయిల్ పైప్ ఎస్/ఎస్. (ప్రతిది 6' పొడవు) 50			
ఐ)	4" డయామీటర్ సి.ఐ సాయిల్ పైప్ డి/ఎస్ (ప్రతిది 6'పొడవు) 50			

కిలాదార్ ప్యాలెస్ యొక్క నిర్మాణపు సామగ్రి 4వ వర్యాయము దిబాన్-శేవిడిలో.

12-7-1964 ఆదివారం
ఉ॥ 10-00 గం.

వేలం వేయబడును

రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, బరన్ బీమ్స్. గర్డర్లు సైజులు: 24'×15"×5"; 18'×9"×5" 30'×5"×3"; 26'×6"×3"; 16'-12×6"×3"; 10'×4"×2" తరుగేటెడ్ బ్లాక్‌టిట్స్ పాలిష్ చేయబడిన రాళ్ళు, పాలాడ్‌స్టోన్ ఇతర అనేక రకముల నిర్మాణపు వస్తువులు, గృహాలంకరణ వస్తువులు, ఫర్నిచర్ తనిఖీ: 11-7-64 శనివారం.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్,
ఫోన్: 44111.

చైనా పుస్తకం జప్తు

న్యూఢిల్లీ, జులై 10

"మనకాలంలో పార్టీలో చీలికలను తెచ్చిన ప్రముఖులలో రష్యా సమాఖ్యలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు ముఖ్యులు - రష్యా సమాఖ్యలోని కమ్యూనిస్టు పార్టీ శాఖలకు కేంద్రసంఘం ప్రచురించిన బహిరంగలేఖపై వ్యాఖ్యానం" అన్న పేరుగల పుస్తకం ప్రతులు భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

పీకింగ్‌లోని విదేశీభాషల ముద్రణాలయం ఈ పుస్తకాన్ని ప్రచురించింది.

విదేశాలలో భారతదేశానికిగల స్నేహసంబంధాలకు హానికరముగా పరిణమించే సమాచారం ఈ పుస్తకములో వుంది.

ఈ పుస్తకాన్నీ, లేదా దీనిలో భాగాలనూ, లేదా దీని తర్జుమాలనూ విక్రయించటంగానీ, లేదా పంచిపెట్టటముగానీ నిషేధిస్తూ భారత ప్రభుత్వం ఉత్తరువు చేసింది.



కిర్లోస్కర్

గింజలను ఒలిచే మరలు

● ఇంట్లో చేతితో గింజలను ఒలిచే మర
● ఇంట్లో చేతితో మరియు విద్యుచ్ఛక్తితో గింజలను ఒలిచే మర
● కర్మాగార విద్యుచ్ఛక్తితో గింజలను ఒలిచే మర

ఈ గింజలను ఒలిచే మరలు అత్యధిక నాణ్యతతో నాణ్యతకు, వ్యాపారులకు మరియు మరి మీ పల్లెలకు ఎంతో ఉపయోగకరమైనవి. కిర్లోస్కర్ ఆయిల్ ఇంజిన్ లేకుండా కేవలం చేతి మీటతో నడిపే మరలు కూడా పెద్ద పరిమాణాలలో అందుబాటులో ఉన్నాయి. వీటితో శుభ్రతగా పని అవుతుంది, పొడవు తేలికగా మరియు ఎక్కువ అవుతుంది కనుక ఎన్నో కుటుంబాలు గృహాలు, వ్యాపారులు మరియు మరి మీ పల్లెలు యీ మరలలో పట్టుకొని తాపడమును పొందేవి. వివరములకు యీ చిరునామాకు వ్రాయండి:

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
కిర్లోస్కర్ వాడి, జిల్లా: సాంగ్లి

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
888/2 & 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
హెడ్డాఫీసు: కిర్లోస్కర్ వాడి, జిల్లా: సాంగ్లి (మహారాష్ట్ర స్టేట్)

జిల్లా పరిషత్తుల ఎన్నికలు

హైదరాబాద్, జులై 10

జులై 29 న జరుగవలసి ఉన్న రాష్ట్రంలోని 10 జిల్లా పరిషత్తుల యెన్నికలు ఆగస్టు మధ్యవరకు వాయిదావేయబడినవని తెలుస్తున్నది.

శాసన సభ తెలంగాణా ప్రాంతీయ సంఘానికి నివేదించిన పంచాయతీసమితులు జిల్లా పరిషత్తు బిల్లులో కొన్ని మార్పులు చేయబడి అది శాసన సభ ముందుకు ఈనెల 18 వ తేదీన తేలడుతుంది.

జులై 17 నుండి రాష్ట్ర శాసన మండలిసమావేశం ప్రారంభమౌతుంది.

శ్రీ వేదాన్త వర్ధినీ సంస్కృత మహా విద్యాలయము

హైదరాబాదు, జులై 10

సీతారాంబాగ్‌లోని ఈమహావిద్యాలయమును ఏప్రిల్ నెలలో తిరుమలై తిరుపతి దేవస్థానము స్వాధీన పరచుకొన్నది. వేసవి విరామానంతరము జూన్ 27వ తేదీన ప్రారంభమయి పనిచేయుచున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఎంట్రెన్సు, టిప్ ఓయల్, బి.ఓ.యల్. కోర్సులలో విద్యార్థులకు శిక్షణనిచ్చును. వేదాంతము, న్యాయము, వ్యాకరణము, అలంకార శాస్త్రములలో అధ్యయనమునకు అవకాశమున్నది.

ఈ సంవత్సరము ప్రారంభతరగతులలో కూడ విద్యార్థులు చేరుటకు అవకాశమున్నది. ప్రాంతీయ భాషా పరిజ్ఞానముండి, సంస్కృత, శబ్ద, సమాస జ్ఞానమున్నచో అట్టి వారిని పరీక్షించి యోగ్యతానుగుణముగ ఆయా తరగతులలో చేర్చుకొందురు. అందరికి ఉచిత భోజనవసతి సౌకర్యములు గలవు. శాస్త్రాధ్యయనము చేయగోరువారికి వారి ఇష్టమునమనసరించి హాస్టల్‌లో చేరనిచో తగిన స్థలి పొందు ఇవ్వబడును. ప్రవేశము కోరువారు జులై 15వ తేదీలోగా అభ్యర్థిపత్రములు వ్రాసి పంపి, 20వ తేదీ లోగా వచ్చి చేరవలయును. ప్రవేశకరుసుముమాత్రము ఎంట్రెన్సుకు కింది తరగతులవారు రు. 20-0 పై తరగతులవారు 12 లు, ప్రవేశ సమయమున చెల్లించవలసి యుండును.

ధ్వనుల ఆదుపు ప్రయత్నాలు

నెదర్లాండ్సులో పరిశోధనలు

న్యూఢిల్లీ, జులై 10

ఈ కాలపు చిక్కు ఏమిటంటే మనం ఎంతగా అభివృద్ధి చెందుతున్నామో అంతగా జీవితం బాధామయమవుతున్నది. వేగం-శక్తి-ఆటోమేటిక్ యంత్రాలు వగైరాలన్నీ ఉపయోగకరమైనవే కాని వాటివల్ల వచ్చే ధ్వనులు చికాకు కలిగించగలవు. అందువల్లనే ప్రపంచం మొత్తంమీద ధ్వనులను అదుపుచేయడానికి కృషి జరుగుచున్నది. అందులో డచ్‌వారు కూడా భాగస్వాములుగా వున్నారు.

ఈ మధ్యనే నేను కొందరు డచ్ నిపుణులను కలుసుకొని మాట్లాడాను. ధ్వనులను అదుపుచేయడంలో మానసిక దృక్పథానికి వారిస్తున్న ప్రత్యేకతన్ను ఆకర్షించింది. సామాన్య మానవునికి ధ్వనిని గురించి ఏమీ తెలియదు. విమానాశ్రయానికి దగ్గరగానో, ఎలక్ట్రిక్ డ్రిల్లు పనిచేసే ప్రాంతంలోనో నివసిస్తున్న వారు మినహా మిగిలిన వారిలో ధ్వనులను గురించి ఒక అభిప్రాయం కలిగించడం కష్టం. అదేకాక ప్రజలకు సామాన్యంగా ధ్వనులకు సంబంధించిన జ్ఞాపకాలు వుండవు. ధ్వనులను వినగల శక్తి అనేది మనిషికొక రకంగా వుంటుంది. కనుకనే ధ్వని తీవ్రతను, పరిమితిని తగ్గించడం ద్వారా కూడా ఈ సమస్య పరిష్కారంకాదు. మానవుని చెవికి అందని అనేక ధ్వనులను క్రిమికీటకాలు వినగలవు. అదేవిధంగా కొన్ని రకాల ధ్వనులు కొందరి చెవికి సంగీతంగా వినిపిస్తే, మరికొందరికి అదొక గోలగా వుంటుంది.

ఇందుకు సంబంధించిన వివరాలను హాలెండు రేడియో ఎలక్ట్రానిక్ నిపుణుడు నాకు వివరిస్తూ చాలా రకాల ధ్వనులను వినకుండా తప్పించుకోవడం సాధ్యపడదన్నాడు. అదేకాక చాలా మందికి ధ్వనిఅంటే, అందులోను తమ చేతలవల్ల వచ్చే ధ్వనిఅంటే, చాలా ఇష్టంగా వుంటుందన్నాడు. ఒక మేకును కొయ్యలోకి దిగకొడుతూ వచ్చే ధ్వని ఇతరులకు చికాకు కలిగించినా, ఆ పనిచేసే వారికి మాత్రం అది సంతోషం కలిగిస్తుంది. క్లుప్తంగా చెప్పుకోవాలంటే ధ్వని అనేకాక, ధ్వని ఎలా పుడుతుందనేది ఇందులో ప్రధానం. ఇంకా చెప్పాలంటే, ధ్వని మనం చేస్తున్నామా-ఇతరులు చేస్తున్నారా అనేది ఈ సమస్యా పరిష్కారానికి కీలకంగావుంది.

అవాంఛనీయమైన ఒక ధ్వనిని కనుగొని, అది పుట్టకుండా చేసినప్పటికి, అంతకు ముందు వినిపించని మరొక రకం ధ్వని పుట్టి అదొక సమస్యగా పరిణమిస్తుందని ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు చెబుతున్నారు అంతేకాదు. కొంతసేపు గడిచిన తరువాత ఎంత మోతను అంతకు ముందు తాము విన్నది ఎవ్వరూ చెప్పలేకపోతున్నారు. దీనికి కారణం-ఎంత పెద్ద ధ్వని ఏ రకంగా మనం విన్నది చెప్పగల శక్తి లోపించడం. కొన్ని రకాల పనిముట్లు మాత్రమే దీనిని రికార్డు చేయగలవు అందువల్లనే దైనందిన జీవితంలోనిన్న, మొన్న లేదా రెండేళ్ళనాడు ఎలాంటి ధ్వనిని మనం విన్నామో గుర్తుకు తెచ్చుకోకుండా ఈనాడు వినిపించే ధ్వనిని గురించి మాత్రమే ఫిర్యాదు చేస్తాము.

ధ్వనిలేదా మోత అనేది సామాన్యం దీనిని గురించి జాగ్రత్తగా ఆలోచిస్తే మానవునికి తన పరిసర ప్రపంచంతో సంబంధం అనేది ధ్వని ద్వారానే సంభవం. గుడ్డివాడు అవడం కంటె చెవుడు రావడం అనేది చాలా బాధాకరమైన అనుభవమని కొందరు నిపుణులు చెబుతారు. భయంకరమైన దృశ్యాన్ని చూడకుండా కళ్ళు మూసుకోవచ్చు కాని ధ్వనిని వినకుండా తప్పించుకోవడం అసంభవం. శాంతి రేఖలకంటె సులభంగా, అన్ని రకాల అడ్డంకులను దాటి ధ్వనితరంగాలు అన్ని రకాల పదార్థాలను తాకగలగటమే ఇందుకు కారణం. కనుక ధ్వని అనేది ఎప్పుడు మోతగా పరిగణించబడుతుందనేది పరిష్కరించవలసిన సమస్య. అంటే మోత అనేదానికి అవాంఛనీయమైన ధ్వని అని నిర్వచనం చెప్పుకోవచ్చు సామాన్య మానవునికి ఇదంతా తెలియదు. అనుభవంలో కానవచ్చేది-మోతవల్ల కలిగే చికాకు, అశాంతి వ్యాధి. ఇందులో ఇంకొక విశేషం కూడా వుంది. రోడ్డుమీద రాకపోకలవల్ల వచ్చే మోతకు మనం అలవాటు పడిపోయాము కనుక పెద్ద ట్రాఫిక్ మోతకు చలించని మనం మన పొరుగువారు చేసే స్వల్పమైన మోతకు చికాకుపడిపోతాము.

ఏమైనప్పటికి హాలెండులో దీనిని గురించి కొంత పరిశోధన జరుగుతున్నది. ధ్వనులు వినిపించకుండా నిర్మించే గృహాలకు ప్రభుత్వం గ్రాంటు ఇస్తున్నది. గృహాలు ప్రశాంతంగా వుండడానికి నిబంధనలు చేస్తున్నది. ధ్వనులను ఒక స్థాయిలో వుంచి, చెవికి ఇంపుగా వుండేటట్టు చేయడానికి శాస్త్రజ్ఞులు ఇంకా తీవ్ర పరిశోధనలు కొనసాగిస్తున్నారు. (జార్జిఫాంక్స్)

గుంటూరులో ముఖ్యమంత్రికి భారీయెత్తున స్వాగత సన్నాహాలు

ముఖ్యమంత్రిత్వం స్వీకరించిన పిమ్మట తొలి ఆగమనం

గుంటూరు, జులై 10

ముఖ్యమంత్రిపదవి నధిష్ఠించిన తర్వాత తొలిసారిగా సొంతజిల్లాలో గుంటూరుకు రానున్న శ్రీకాసు బ్రహ్మానందరెడ్డికి 15 వ తేదీన బ్రహ్మాండమైన స్వాగతమివ్వడానికి భారీయెత్తున ఏర్పాట్లు సాగుతున్నాయి.

16 వ తేదీ ఉదయం గుంటూరు పట్టణం వెలుపల శ్రీబ్రహ్మానందరెడ్డికి స్వాగతమిచ్చి ఊరేగింపుగా పట్టణములోకి తీసుకువస్తారు. అరోజున ముఖ్యమంత్రి మున్సిపల్ ట్రావెలర్స్‌బంగాళాకు శంకుస్థాపనజరిపి నూతనమున్సిపల్ కార్యాలయ భవనాలకు పారంభోత్సవం జరుపుతారు. ఆసాయంత్రం ఆయన రెండు బహిరంగసభల్లో ప్రసంగిస్తారు.

మరునాడు ఉదయం శ్రీబ్రహ్మానందరెడ్డి పాతగుంటూరులోని మునుపటి ఎర్రచెరువు ప్రాంతంలో స్పోర్ట్సుస్టేడియంకు శంకుస్థాపన జరుపుతారు.

ముఖ్యమంత్రి వెంట మున్సిపాల్టీల మంత్రి శ్రీఅలపాటి వెంకటామయ్య కూడా ఉంటారు.



హైదరాబాద్-ఎ

ఆదివారం జులై 12

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, [విజయవాడనుండి కేంద్రం] 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తిపాటలు), 7-30 అమరవాణి (విజయవాడ నుండి కేంద్రం). 7-45 మొహమ్మద్ వజీర్: తుమీ పండరీనాథ్: తబ్లా, 8-00 అం-వా, 8-15 బృందగానం, 8-30 మొహమ్మద్ వజీర్: తుమీ పండరీనాథ్: తబ్లా, 8-45 పిల్లలకు పాటలు, 9-00 అన్నోంకేలియే. 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన. ప్రాదేశిక సుగంధసంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, 3-00 నాటిక (విజయవాడనుండి కేంద్రం). 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 నగరవాణి, 7-00 తె-వా, 7-15 ఘజలే 7-30 విజయవాడవార్తలు, 7-45 చిత్రసీమ, 8-15 ప్రసంగం, 8-25 విరామ సంగీతం, 8-30 మొహమ్మద్ వజీర్; తుమీ: దాదా, 8-45 హమారీ ఉత్తరీ సీమాంతరే ప్రహరీనాగజాతి ప్రసంగం (హిందీ) విజయకుమార్ కోచార్, 8-55 ప్రస్తుతాంశము 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 హైదరాబాదు బి వలె, 10-30 అం-వా, 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

కడప

267.5 మీ (1180 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా 6-00 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 8-30 గోసవీడు షేక్ హుస్సేన్ సాహెబ్: నాదస్వరం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం

విదేశాలనుండి గూడా టెండర్లను కోర రాష్ట్రప్రభుత్వ సంకల్పం

హైదరాబాద్, జులై 10

ఆంధ్రప్రదేశ్‌లోని ఏదైన ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం యు. యస్. అంతర్జాతీయ సహాయక సంస్థను కేంద్ర ప్రభుత్వం ద్వారా కోరిందని, ఈ అభ్యర్థనను పురస్కరించుకొని అంతర్జాతీయ సహాయక సంస్థ గత మేనెల మధ్యలో ఇంజనీర్ల బృందాన్ని మనరాష్ట్రానికి పంపగా వారు శ్రీశైలం ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించారని నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎన్. సుబ్బారెడ్డి తెలిపారు.

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణాని కయి రాష్ట్రప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా టెండర్లను కోరుటకు ఉద్దేశిస్తున్నదని వీరన్నారు. రష్యన్ నిపుణులు గూడా మనరాష్ట్రంలోని కొన్ని ప్రాజెక్టుల పరిశీలించారని మంత్రి మరో ప్రశ్నకు సమాధానమిస్తూ వెల్లడిచేశారు.

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 మదుర మణి అయ్యర్. 2-20 హైదరాబాద్ ఎవలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వలె, 8-30 సంగీత రూపకము నుండి పాటలు అతిథిశాల, 8-55 హైదరాబాద్ ఎవలె, 9-15 ఆంగ్లంలో 9-25 విరామ సంగీతం, 9-30 ఎం. ఎల్. వసంతకుమారి తిరువళ్ళూర్ సుబ్రహ్మణ్యం: వయొలిన్ తంజావూర్ కృష్ణమూర్తి రావు: మృదంగం టి. ఎస్. విశ్వాది అయ్యర్: ఘటం, 10-30 హైదరాబాద్ ఎవలె, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (కేంద్రం)

విజయవాడ

357.1 మీ [840 కిలోసై]

ఉ॥ 6-30 సుప్రభాతం ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తిముక్తావళి. 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ. 7-30 అమరవాణి, 7-45 వి. దొరస్వామి అయ్యంగార్ వీణ: 8-00 అం-వా, 8-15 ప్రాంజలి, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఎస్. సి. వి. జగన్నాథాచార్యులు, 1-00 రంగవల్లి (హైదరాబాదు నుండి కేంద్రం). 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి. 3-00 చక్రభ్రమణం నాటిక: కోడూరి కౌసల్యాదేవి నవలకు రేడియో అనుసరణ: సత్య, 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము (హైదరాబాద్ నుండి కేంద్రం), 6-20 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 చరిత్రచేస్తున్న పెచ్చరికలు: (రాజకీయ రంగంలో) ప్రసంగం ఆచార్య మామిడి పూడి వెంకటరంగయ్య, 7-45 హిందూస్థానీ సంగీతం, 8-00 టి. ఆర్. గంగాధరన్, నాదస్వరం. 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా; 9-15 ఆంగ్లంలో. 9-25 విరామ సంగీతం, 9-30 వాద్యబృందము. 9-45 లలిత సంగీతం పొన్నాల వెంకటేశ్వరరావు, 10-00 ఎస్. సి. వి. జగన్నాథాచార్యులు, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ- బి

200 మీ (1500 కిలోసై)

వివిధ భారతి (కేంద్రం)

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్ ఎ.పి

8-7-1964

సన్న బియ్యము	
దొడ్డు బియ్యము	
బియ్యము అక్కుల్లు	
19 నెంబరు బియ్యము	
గొట్టె బియ్యము	
24 నెంబరు బియ్యము	
యస్. కె. కె. బియ్యము	
కుసుమ బియ్యము	
ఢిల్లీలోగాలు బియ్యము	
కె12 బియ్యము	
తెల్లజొన్నలు	60-00 64-00
చట్టిజొన్నలు	53-00 55-00
పచ్చజొన్నలు	51-00 53-00
పసుపు	140-00 153-00
కందులు పెద్దవి	82-00 90-00
కందులు చిన్నవి	77-00 80-00
పెసళ్ళు	75-00 85-00
మినుములు	63-00 66-00
శనగలు	67-00 67-50
ఉలవలు	43-00 45-00
బెల్లము	75-00 90-00
మిర్చి	170-00 200-00
చింతపండు	75-00 102-00
ఉల్లిగడ్డ	16-00 23-00
గోధుమలు	90-00 95-00
కుసుమలు	68-00 69-00
నువ్వులు	120-00 153-00
ఇలాతిపలుకు పెద్దది	130-00 134-00
ఇలాతిపలు చిన్నది	95-00 105-00
ఆముదాలు	73-00 74-00
పత్తిగింజలు	38-00 43-00
మూడె (10కిలోగ్రా॥)	24-00
పెద్ద కందిపప్పు	120-00 124-00
చిన్న కందిపప్పు	114-00 116-00
మినప పప్పు	90-00 92-00
పెసరపప్పు	115-00 117-00
శనగపప్పు	77-00 84-00
సరిపెనగపప్పు	97-00 98-00
ధనియాలు	213-00 215-00
పాతచింతపండు	50-00 65-00
కల్లిపిండి	80-00 80-50
ఉల్లిగడ్డ	60-00 72-00

ఈధరలు క్వింటల్ అనగా 100 గ్రాములకు. ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సర్కులు పంపవచ్చును. తెప్పించుకొనవచ్చును.

నేడు, రేపు
ఉ॥ 11.00 గం.

ఇంటిగుట్టు
(కొత్త ప్రింటు)
తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రేలంగి, ఆర్. నాగేశ్వరరావు.
ప్రభాత్
SKYADS.

2వ వారం
వెంకట రమణా వారి:
బాలనాగమ్మ
(కొత్త ప్రింటు తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, ఎస్. వి. రంగారావు, రేలంగి, రాజసులోచన,
దర్శకత్వం:
వేదాంతం రాఘవయ్య
సంగీతం: టి. వి. రాజు
రాజేశ్వర్-సికింద్రాబాద్
ప్రతిరోజు: 2-00, 6-00, 9-30.
—ఎ. ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్.

4 వ సంయుక్త వారం!
మహోజ్వల భక్తిరస ప్రధానమైన చిత్రాన్ని చూడండి
అశ్వరాజ పిక్చర్స్:
శ్రీ సత్యనారాయణ మాహాత్మ్యం (తెలుగు)

మాటలు, పాటలు: సముద్రాల
సంగీతం: ఘంటసాల
ప్రభాత్ హైదరాబాద్
ప్యారడైజ్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
లక్ష్మి - వరంగల్
మోహన్ - నిజామాబాద్
—వాణి విడుదల.

16 వ సంయుక్త వారం
పెద్దాల సంగీతం, నాగార్జునసాగర్ దృశ్యాలు
ఎన్. టి. రామారావు ద్విపాత్రాభినయం చూచి ఆనందించండి.
సురేష్ ప్రొడక్షన్స్ సమర్పించు:
రాముడు - భీముడు
తా: ఎన్. టి. రామారావు, జమున, యస్. వి. రంగారావు, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, విజయలక్ష్మి, రాజనాల, సూర్యకాంతం.

సాగర్ హైదరాబాద్
శాయ్‌టాకీస్ బోలారం
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు రాజరాజేశ్వరి వరంగల్, లక్ష్మి రామవరం, నరసింహమ్ టాకీస్ నాగార్జునసాగర్
—వాణి రిలీజ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్స్ శాఖ

చిట్ టెండర్ నోటీసు

దిగువ పేర్కొన్న పనులకై రిజిష్టరైన "ఎ" క్లాస్ కంట్రాక్టర్లనుండి మరియు పేరుపొందిన సంస్థల నుండి సీలువేయబడిన టెండర్లను 6-8-64 తేది సాయంత్రము 3-30 గంటల వరకు స్వీకరింపబడును. మరియు దిగువ సంతకము చేసినవారిచే అదే రోజు సాయంత్రము 4-00 గంటలకు తెరువబడును.

పని పేరు	కంట్రాక్ట్ స్వభావం	ధరావతు మొత్తము (E M D)	అదనపు ధరావతు మొత్తం (F.S.D)	టెండర్ పత్రముల ఖరీదు	పనిపూర్తి చేయవలసిన కాలము
లేగంపేటలో, రెంటల్ హౌసింగ్ పథకము క్రింద (Under Rental Housing Scheme) ప్రభుత్వోద్యోగులభవననిర్మాణం. హైదరాబాదు					
గ్రూప్ 1: జూనియర్ గెజిటెడ్ ఆఫీసర్ల కొరకు 20 "ఎ" టైపు క్వార్టర్లు (5 బ్లాకులు; ప్రతి బ్లాకులో 4 క్వార్టర్లు)	L. S.	రు. 6,675/-	రు 6,675/-	రు. 10-20	6 నెలలు
గ్రూప్ 2: సూపరింటెండెంట్ల కొరకు 36 "బి" టైపు క్వార్టర్లు 9 బ్లాకులు ప్రతి బ్లాకులో 4 క్వార్టర్లు)	,,	9,765/-	9 765/-	10-20	9 నెలలు
గ్రూప్ 3: గుమాస్తాల (Clerks) కొరకు 36 "సి" టైపు క్వార్టర్లు (9 బ్లాకులు; ప్రతి బ్లాకులో 4 క్వార్టర్లు)	,,	8,190/-	8,190/-	,,	,,
గ్రూప్ 4: గుమాస్తాల (క్లర్కుల్స్) కొరకు 36 "సి" టైపు క్వార్టర్లు (9 బ్లాకులు; ప్రతి బ్లాకులో 4 క్వార్టర్లు)	,,	8,190/-	8,190/-	,,	,,
గ్రూప్ 5: గుమాస్తాల (క్లర్కుల్స్) కొరకు 36 "సి" టైపు క్వార్టర్లు (9 బ్లాకులు; ప్రతి బ్లాకులో 4 క్వార్టర్లు)	,,	8,190/-	8,190/-	,,	,,
గ్రూప్ 6: 4వ తరగతి ఉద్యోగుల కొరకు 60 "డి" టైపు క్వార్టర్లు (5 బ్లాకులు; ప్రతి బ్లాకులో 12 క్వార్టర్లు)	,,	8,488/-	8,488/-	,,	,,

1. టెండర్ పత్రములు, షెడ్యూళ్లు మొదలగునవి తేది 29-7-64 నుండి 5-8-1964 వరకు ఆఫీసు వేళలలో పైన పేర్కొన్న టెండర్ పత్రముల ఖరీదును నగదురూపమున ఎగ్జిక్యూటివ్ ఇంజినీయర్ ప. వ. శాఖ స్పెషల్ డివిజన్ నెం. 2 కార్యాలయములో చెల్లించి, రసీదునుపొంది, దానినే దిగువ సంతకము చేసిన వారి కార్యాలయములో దాఖలు చేసికొని పొందవచ్చును.
2. టెండర్ కొరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు 28-7-1964 ఆఖరు తేది. దరఖాస్తులు 28-7-64 తేది తరువాత సాధారణముగా చెల్లనేరవు.

సం॥ (యం. శేషుమాధవరావు)
మేనేజింగ్ ఇంజినీయర్, పి. డబ్ల్యు. డి.
హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాదు - (ఆం-ప్ర)

అధునాతనమైన
ఏర్‌కండిషన్డ్ రెస్టారెంట్
కబానా
దర్శించవలసినదిగా ఆహ్వానించుచున్నాము

అందమైన ఫర్నిచర్, ఆకర్షణీయమైన అలంకరణ, మర్యాద గతుణమే సగౌరవమైన సర్వీసు. మీకు మీ కుటుంబమునకు వినోదం కలిగించు ఎక్వారియం గలదు.

రుచికరమైన పర్షియన్, వెస్టరన్, ఇండియన్, అఫ్‌గని, (ఖైబర్ తందూరి) మిక్కిలి పరిశుభ్రముగాను ఆహ్లాద కరముగాను ఉండు భోజనము, పాశ్చాత్య సంగీతంతో మిమ్ములను ముగ్ధులను చేయును.

కాఫీ, బార్, ఐస్‌క్రీమ్ స్టాల్, రుచికరమైన బెవరేజస్ సప్లయికూడ కలదు.

మిమ్ములను ఆనందపరచి మీ భోజనము సంతృప్తిగా నుండునట్లుచేయు చాలఆకర్షణీయమైన ఏర్పాట్లుకలవు.

మహాత్మా గాంధి విగ్రహము దగ్గిర
మహాత్మాగాంధిరోడ్, సికింద్రాబాద్
(SABA) ఫోన్ నెం. 75421

నేటి రాత్రి నేటి రాత్రి
జాతిసమైక్యతకై స్వాతంత్ర్యంకొఱకు జీవితాన్ని త్యాగంచేసిన మహావ్యక్తిగాథ
కె. ఎస్. ప్రొడక్షన్స్ సమర్పించు:
షహీద్ *భగత్ సింగ్*
తా: షమ్మీకపూర్, ప్రేమ్‌నాథ్, షకీల, ఉల్లాస్, విజయకుమార్, అచల సచ్‌దేవ్.
నిర్మాణం: కేదార్‌నాథ్ బన్సాల్. సంగీతం: హుసేన్‌లాల్ భగత్‌రాం.
అశోక్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్
నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30
—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

సాధారణంగా పురుషులు బలహీనులు గనుక స్త్రీలను శారీరకంగా మానసికంగా నరకబాధ పెడ్తారని అనుకుంటాం, కాని ఒకస్త్రీ కూడా పురుషుని చిత్రంగా హింసించగలదని తెలుసుకోండి!
దీపక్: హైదరాబాద్ * అంజలి: సికింద్రాబాద్.

అన్నపూర్ణాధారి
డాక్టర్ చక్రవర్తి
నిర్మాత: డి. మధుసూదనరావు, B.A.
దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు
సమయుగ
ఆటల సమయములు: 10-30, 2-30, 6-00, 9-30.
-: అడ్వాన్సు బుకింగ్ సమయాలు :-
దీపక్‌లో : 11-0 నుండి 1-0 గం॥ వరకు, 3-0 నుండి 5-0 గం॥ వరకు.
అంజలిలో : ఆటల సమయాలలో మాత్రమే.

మైసూరులో వ్యవసాయ విశ్వవిద్యాలయం

బెంగుళూరు, జులై 10

బెంగుళూరులో ప్రారంభించబడిన మైసూరు వ్యవసాయ శాస్త్ర విశ్వవిద్యాలయం దేశంలో ఆహారోత్పత్తుల అభివృద్ధికి వ్యవసాయ విస్తరణ, పరిశోధనా రంగంలో భారత అమెరికా ప్రభుత్వాల సహకార కృషిలో మరొక మైలురాయి.

1963 ఏప్రిల్‌లో మైసూరు ప్రభుత్వం చేసిన ఒక చట్టం ద్వారా యేర్పడిన ఈ యూనివర్సిటీ టెనెసీ యూనివర్సిటీ, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ [యు. ఎస్. ఏ. ఐ. డి.] మధ్య జరిగిన ఒప్పందం క్రింద ప్రస్తుతం దక్షిణభారతదేశంలో పనిచేస్తున్న అమెరికన్ నిపుణుల సలహా, సహాయాలతో రూపురేఖలు దిద్దుకొంటున్నది.

బెంగుళూరుకు అరుమైళ్ళ దూరాన హెబ్బాల్‌లో నిర్మాణమౌతున్న యీ యూనివర్సిటికి డా॥ కె. సి. నాయక్ వైస్‌ఛాన్సిలర్‌గా పని చేస్తారు. ఇప్పటికే హెబ్బాల్ వ్యవసాయ చదువులు, పరిశోధన, శిక్షణ, విస్తరణ కార్యక్రమాలకు కేంద్రమైంది.

అమెరికాలోని లాండ్ గ్రాంట్ తరహాలో ఇండియాలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలను స్థాపించాలన్న ఆలోచన యు. ఎస్. ఏ. ఐ. డి. సహకారముతో అమెరికన్ లాండ్ గ్రాంట్ కళాశాలల నిపుణులు అయిదుగురు ఇండియా వచ్చి వ్యవసాయ రంగంలో పని ప్రారంభించటంతో కల్గింది.

అమెరికాలో లాండ్ గ్రాంట్ కాలేజీల నూరేళ్ల వ్యవస్థలో బోధన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలుఅమెరికన్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకరావటానికి ఆవిధంగా ఆహారోత్పత్తిలో పెంచుములోకెల్లా ఆధిక్యం సంపాదించటానికి తోడ్పడినట్లు భారతీయ విద్యావేత్తలు గుర్తించగలిగారు.

అమెరికన్ తరహాలో ఉత్తర ప్రదేశ్‌లో (పైనీశాల్ దగ్గర రుద్రపూర్‌లో) స్థాపించబడిన తొలి భారతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 1960 నవంబరు 17 వ తేదీన స్వర్గీయ ప్రధానమంత్రి జవాహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు.

మైసూరు వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉండే మూడు కళాశాలలు ఇవి: హెబ్బాల్‌లోని వ్యవసాయ కళాశాల, రీసెర్చి ఇన్‌స్టిట్యూట్, హెబ్బాల్‌లోని మైసూరు పశువైద్య కళాశాల, ధార్వాడలోని వ్యవసాయ కళాశాల. ఇంకా యీ యూనివర్సిటీ తరఫున ఒక వ్యవసాయ ఇంజనీరింగు కాలేజీ, ఒక గృహశాస్త్ర కళాశాల స్థాపించాలనుకొంటున్నారు. వీటితో ఈ యూనివర్సిటికి నిండుదనం వస్తుంది.

వైస్-ఛాన్సిలర్ నాయక్ ఒక ఇంటర్వ్యూలో ఈ యూనివర్సిటిని గురించిచెబుతూ, విస్తరణవిద్యద్వారా అమెరికాలో వ్యవసాయ రంగములో చెప్పుకోదగ్గ అభివృద్ధిసాధించబడిందనీ, నేటి భారతీయ విద్యావిధానంలో ఇది పూర్తిగా లోపించిందనీ అన్నారు. ఈ రంగంలో ఈ మైసూరు విశ్వవిద్యాలయం కృషి ప్రారంభించి భారత దేశములో వ్యవసాయ రంగానికి బాసట కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

"నేటి వ్యవసాయదారుని మారుతున్న సమస్యలకు తగినట్టుగా శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందింపజేసుకోటానికి అన్ని రంగాలలోను పరిశోధనాకార్యక్రమాలను అమలు జరుపుకొన్నప్పుడే వ్యవసాయ ప్రగతి సాధ్యం కాగలదు. ఈ పరిశోధనా ఫలితాలను శిక్షణ, విస్తరణకార్యక్రమాలలోఫలప్రదంగా వినియోగించుకోవచ్చు" అన్నారు డాక్టర్ నాయక్.

ఈ యూనివర్సిటీ స్థాపనలో కృషి చేస్తున్న టెనెసీ యూనివర్సిటీ ప్రతినిధి వర్గ నాయకుడు డా॥ ఎం. బి. లేడిన్‌హామ్, మైసూరు రాష్ట్రీ వ్యవసాయ రంగంలో ముందడుగు వేయగలదన్న ఆశాభావం వెల్లడించారు. త్వరలో ప్రతిరాష్ట్రంలోనూ ఒకవ్యవసాయ విశ్వవిద్యాలయ యేర్పాటు కాగలదని తాను ఆశిస్తున్నానన్నారాయన. "నేడు వ్యవసాయ రంగంలోని లోపాలనుసవరించుకొని ఉత్తమ వ్యవసాయ విద్యను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న ఉత్సాహం ఆహార సమస్యా పరిష్కారానికి ఎంతగానో తోడ్పడగలదు" అన్నారు.

టెనెసీ యూనివర్సిటీ ప్రతినిధి వర్గములోని ఇతర సభ్యులు: డాక్టర్ తియోఫిల్ ఎఫ్. బ్యూహ్రర్ (ఎడ్యుకేషన్, ఎడ్మినిస్ట్రేషన్ సలహాదారు), ప్రొఫెసర్ వెర్నన్ సి. రాస్ (వ్యవసాయ విస్తరణ సలహాదారు; ప్రొఫెసర్ ఎల్. ఎన్. స్కోగ్లు (ఎగ్రోనమీ సలహాదారు). టెనెసీ యూనివర్సిటీ నుంచి మరి ఇద్దరు ప్రొఫెసర్లు వీరితో వచ్చి చేరగలరు. ....—

మామిడిరసంపై అల్జీర్స్‌లో మోజు

ట్యూనిస్, జులై 10

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ గౌరవార్థం అల్జీర్సులోని భారత దౌత్య కార్యాలయం ఇచ్చిన విందులో మామిడిపండ్ల రసానికి అధిక గిరాకికలిగింది. వచ్చిన అతిథులందరూ మామిడి పండ్ల రసాన్ని ఇవ్వలేకఆతిథేయులు క్షమాపణచెప్పవలసి వచ్చింది.

ఈ విచిత్ర ఫలరసాన్ని ఆస్వాదించడానికి తాను భారతదేశం వెళ్ళవలసి వచ్చినాసరే వెళ్ళుతానని ఒక పాశ్చాత్య వనిత మామిడిపై తనకుగల ఆప్యాయతను వ్యక్తం చేసింది. —....

దేవరకొండ విద్యార్థిసంఘం ఎన్నికలు

దేవరకొండ, జులై 10

జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల దేవరకొండ విద్యార్థిసంఘం ఎన్నికలు ఈ నెల 8 వ జరిగినవి. శ్రీ పాణి 11 వ, త. పి-అధ్యక్షుడు- శ్రీ ఎన్. సత్యనారాయణ 10వత,పి-కార్యదర్శి శ్రీ వంగూరి లక్ష్మయ్య 10 వత -డిబేటింగ్ కార్యదర్శి- శ్రీ కె. పాండురంగయ్య 11 వత బి -డ్రామా కార్యదర్శి- శ్రీ వి. శాలశేఖర్ 9 వ త. సి -గేమ్స్ కార్యదర్శి- గా ఎన్నికైనారు. విద్యాకమిటి అధ్యక్షుడు శ్రీ యం. కొండల్‌రావు ఎన్నికైన అభ్యర్థులను అభినందించారు.

.....

కొండపాక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల

సిద్దిపేట, జులై 10

ఈ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థి సంఘముయొక్క ఎన్నికలు 8-7-1964 వ తేదీనాడు స్థానికపాఠశాలలో సుహృత్భావ వాతావరణములో జరిగెను.

ఈ దిగువ విద్యార్థులు ఆయా పదవులకు ఎన్నికైరి.

ఎన్. శ్రీధర్ రెడ్డి ప్రెసిడెంటు సి. హెచ్. రాంరెడ్డి సెక్రెటరీ ఎన్. శ్రీనివాసరెడ్డి టి. వెంకటకర్ణయ్య వి. ప్రభాకరు వి. హనుమంతరెడ్డి బి. వెంటయ్య బి. లచ్చయ్య బి. బాలయ్య ఎ. రాధనాదేవి.

అనంతరము ప్రమాణస్వీకారము జరిగెను. ప్రధానోపాధ్యాయుల శుభాకాంక్షలతో ఎన్నికలు ముగిసెను.

న్యాయాన్ని ఇవ్వడంలో జడ్జీలు అడ్వొకేట్ల బాధ్యత

హైదరాబాద్, జులై 10

న్యాయ విచారణ అనేది కేవలం ఫ్యాక్టరీ వంటిదికాదని న్యాయాన్ని ప్రసాదించే దేవాలయంవంటిదని భారత ప్రధాన న్యాయమూర్తి పి. బి. గజేంద్రగడ్కర్ పేర్కొన్నారు.

నిన్న సాయంత్రం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ వీరు వివాదాలలో నిజాన్ని కనుగొనే బాధ్యత న్యాయమూర్తులు అడ్వొకేట్లు ఇద్దరిదీ నన్నారు. న్యాయవాదులు జడ్జీలు నిజాన్ని వాస్తవాన్ని కనుగొనడంలో తోడ్పడటమేకాక ప్రజలకు వివిధ చట్టాలు శాసనాలకు సంబంధించిన విజ్ఞానాన్ని అందించి వారిని జాగరితం చేయాలి అని కోరారు. శ్రీ గజేంద్ర గడ్కర్, సంఘాన్ని అభ్యుదయకరంగా నడిపించడానికి మనం శాసనబద్ధంగా నడువ అంగీకరించాము. కావున భారతదేశంలో ప్రజాస్వామ్యం సుస్థిరమవగలదని తమ ప్రగాఢ విశ్వాసమన్నారు భారత ప్రధాన న్యాయమూర్తి, న్యాయవాదులు న్యాయమూర్తులు నీతి న్యాయం నిష్పాక్షికతను పరిపోషించుటకు కంకణధారణ చేయాలన్నారు.

—....

ఎగువ అస్సాంలో వరదల బీభత్సం

పంటలకు, ఆస్తులకు విపరీత నష్టం

గౌహతి, జులై 10

ఎగువ అస్సాంలో అధిక వర్షాలు నదులు పొంగడ వల్ల ఆస్తులకు పంట చేలకు విపరీతంగా నష్టం కల్గుతున్నదని వార్తలు అందుతున్నాయి.

లోహిత్ డివిజన్‌లోని అరు గ్రామాలకు చెందిన ఆరువందల కుటుంబాలు వరదనీటిలో చిక్కుకుపోయినాయి. వామ్‌సాయ్‌లోని పాఠశాల మరియు ఆస్పత్రి భవనాలు మూడు అడుగుల లోతు నీటిలో ఉన్నాయి. ఈ ప్రాంతంలో బొవాడిహింగ్ దిబూ నదులు ఉప్పొంగుతున్నాయి. ఈ ప్రదేశానికి రాకపోకల సౌకర్యాలు దెబ్బతిన్నందున తత ఆరురోజులనుండి ఉత్తరాలు పంపబడటంలేదు.

.....

అధికారులతో వచ్చే ఘర్షణలన్నీ ప్రివిలేజి తీర్మానాలు గాకూడవు

శాసనసభలో స్పీకరు వివరణ

హైదరాబాద్, జులై 10

ప్రజాప్రయోజనాల ప్రాధాన్యము గల అన్ని అంశాలను ప్రభుత్వ దృష్టికి తేవడమేకాక అన్నిస్థాయిల్లో బాధ్యత గల ప్రభుత్వాధికారుల వ్యవహారాలనుకూడా ప్రభుత్వ దృష్టికి తేవడం శాసనసభ్యుల కర్తవ్యమే అయినప్పటికీ శాసనసభ్యులు అధికారుల మధ్య ఘర్షణలు, వాగ్వాదాలు, అవమానకర సంఘటనలు సంభవించడము మామూలైపోయిందనీ ఇటువంటి పరిస్థితిలో ఆయాసంఘటనల మూల కారణాలనుబట్టి ఆలోచించాలే కాని అటువంటి ప్రతి సంఘటనను శాసనసభ్యుల హక్కులకు ఉల్లంఘన నేరముగా స్వీకరించడము తగదనీ ఈవేళ శాసనసభలో స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తెలియజేశారు.

ఈవేళ శ్రీ ఎ. రంగారెడ్డి (కాం) నల్లగొండ ఆర్. డి. ఓ పై తెచ్చిన ప్రివిలేజి తీర్మానాన్ని నిరాకరిస్తూ స్పీకరు పై వివరణ కావించారు. సాగారము పంచాయతీసమితి ఎన్నికల సందర్భముగా కోఆప్షన్ సభ్యుల ఎన్నికల సమయములో ఆర్. డి. ఓ. పెద్ద పెద్దవారి పేర్లన్నీ ప్రస్తావిస్తూ అక్షేపణకరమైన అసభ్య పదజాలముతో తనను అవమాన పరిచినట్లు శ్రీ రంగారెడ్డి తన తీర్మానములో ప్రతిపాదించారు.

ఇటువంటి సంఘటనల నన్నింటినీ ప్రివిలేజి తీర్మానాలుగా గైకొనడం కన్న ఇటువంటి సంఘటనలు జరిగినప్పటి ఎన్నికలు చెల్లునా చెల్లవా తేల్చవలసినది ఎన్నికల ట్రిబ్యునల్ అనీ అంతకన్న ఎట్టి చర్య తీసుకోవలసిందీ ప్రభుత్వాధికారులు నిర్ణయించుకోడం తగుననీ స్పీకరు వివరించారు.

.....

నగరంలో హోమియో తరగతులు

స్వర్గీయ జైసూర్య సంస్మరణ సూచకంగా నిర్వహణ

హైదరాబాద్, జులై 10

మన దేశములో ధనికులకు తప్ప పేదలకు వైద్య సౌకర్యాలందుబాటులోలేని పరిస్థితినిగుర్తించి పేదల పాలిటి పెన్నిధి అయిన హోమియోపతి వైద్య విధానాన్ని అనుసరించుతుది ఘడియల్లోకూడా ప్రజాసేవపట్లనే తపన చూపిన స్వర్గీయ డా॥ జైసూర్య సంస్మరణ సూచకముగా నగరములో ప్రతివారం హోమియోపతి తరగతుల్ని క్రమానుసారం నిర్వహించడానికి హోమియోపతి అధ్యయన బృందము నిర్ణయించింది.

డా॥ జయసూర్య మృతిపట్ల సంతాపము వెల్లడించడానికి ఈ అధ్యయన బృందము 6వ తేదీన సుల్తాన్ బజార్ హైస్కూలులో సమావేశమైంది. డా॥ ఎన్. రామయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్రప్రభుత్వ హోమియోలోర్డు సభ్యుడు ఎన్ కృష్ణారావు మాట్లాడుతూ డా॥ జయసూర్య జీవిత విశేషాల్ని పేర్కొన్నారు. హోమియోపతి కాలేజీ అవశ్యకమనీ, గ్రామాలకు హోమియోపతిని వ్యాపింప జేయాలనీ డా॥ జైసూర్య ఆశించేవారనీ, ఆయన ఆశల్ని తీర్చడానికి మనము ప్రయత్నించాలనీ శ్రీ కృష్ణారావు అన్నారు

నగరములో హోమియో తరగతులు ఆగస్టు మాసమునుండి సుల్తాన్ బజారు హైస్కూలులో నిర్వహించబడుతాయి.

.....

కోర్టు ఫీజుల చట్టం సవరణ బిల్లు

అనధికారతీర్మానానికి శాసనసభ నిరాకరణ

హైదరాబాద్, జులై 10

ఈవేళ రాష్ట్ర శాసనసభలో అనధికార తీర్మానాలు పరిశీలింపబడ్డాయి. రాష్ట్ర కోర్టుఫీజులు దావాల వాల్యుయేషన్ చట్టం సవరించాలంటూ శ్రీ రామచంద్రరావు దేశపాండే (స్వతంత్ర), శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (కమ్యూ) తెచ్చిన అనధికారి బిల్లుల్ని సభవారు నిరాకరించారు.

ఈ అనధికార బిల్లుల్లోని అంశాలపట్ల ప్రభుత్వం ఆలోచిస్తూనే ఉన్నదనీ రివెన్యూబోర్డు, లాకమిషన్, అర్థిక శాఖల అభిప్రాయాలను కోరిందనీ ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత అవసరమనిపిస్తే ప్రభుత్వమే శాసన రూపాన్ని తయారుచేసి ప్రతిపాదించవచ్చునని న్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలియజేశారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పి. వి. రమణ, శ్రీ సి. శ్యామసుందరరావులు ఆయుర్వేద హోమ్యోపతివైద్యుల రిజిస్ట్రేషన్ చట్ట సవరణ బిల్లునుతేగా అది కూడా సభవారు నిరాకరించారు.

వికారాబాద్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో

ఒ. ఎస్. నెం. 20/63

టి. సత్యనారాయణ — వాది
వైజీ
చింతల మల్లేశం మరియు తదితరులు — ప్రతివాదులు

ఇంజక్షన్ కు కేసు

పైన పేర్కొన్న కేసులోని మొదటి ప్రతివాది అయిన చింతల మల్లేశం, తండ్రి మల్లయ్య, మారుతీవీధి, సికింద్రాబాద్ సమన్లు తీసుకొనకుండా తప్పించుకొనుచున్నాడు. అతనికి బదులుగా మరోవ్యక్తికి కోర్టువారు ఉత్తరువు నిచ్చియున్నారు.

ఈ కేసు వికారాబాద్ కోర్టులో 20-7-1964 ఉ॥ 11-0 గం॥ విచారణకు వాయిదా వేయబడియున్నది. కావున పైన పేర్కొన్న 1 వ ప్రతివాది స్వయంగా కాని లేక ప్లీడరుద్వారా కాని పై తేదికి హాజరు కాని యెడల న్యాయపట్టం ప్రకారం కేసు నిర్వహించబడును. తెలియజేయబడినది,

సై॥ ఆర్డర్
మాణిక్‌రావు భారతి
వాదితరపు అడ్వొకేట్,
3-5-218, నారాయణగూడ,
తేది: 8-7-64. హైదరాబాద్- (ఆం. ప్ర.)

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd Golkonda Printing Press Hyderabad A. P.

రిజిస్ట్రార్ కార్యాలయం
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాద్-7 ఆం. ప్ర.

నెం. 4080/Acad తేది: 9-7-1964

ప్రకటన

ఇంజనీరింగ్ ఎమ్. ఇ. డిగ్రీ కోర్సుకు ప్రవేశం

ఉస్మానియా యూనివర్సిటీ, యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ కార్యాలయములోని హైడ్రాలిక్ ఇంజనీరింగ్ మరియు కంట్రోల్ ఇంజనీరింగ్‌లో ఎమ్. ఇ. డిగ్రీకోర్సుకు ప్రవేశమునకై దరఖాస్తులు స్వీకరించే ఆఖరు తేదీని 18-7-64 వరకు పొడిగించనైనది.

ప్రత్యేకమైన ప్రతిభానిలో 6 సీట్లు.

కనీస విద్యాయోగ్యతలు:

హైడ్రాలిక్ ఇంజనీరింగ్ - అగ్రిగేట్ మార్కులలో కనీసం 60%తో ఉస్మానియా యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్‌లో బ్యాచులర్స్ డిగ్రీ లేక దానికి సమానమైన గుర్తింపబడిన పరీక్ష ప్యాసయి వుండవలెను.

కంట్రోల్ ఇంజనీరింగ్ - అగ్రిగేట్ మార్కులలో కనీసం 60%తో ఉస్మానియా యూనివర్సిటియొక్క ఎలక్ట్రికల్ లేక టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో బ్యాచులర్స్ డిగ్రీ లేక దానికి సమానమైన గుర్తింపబడిన పరీక్ష ప్యాసయి వుండవలెను.

నిమ్నజాతులు మరియు కొండతరగతుల అభ్యర్థుల విషయములో అగ్రిగేట్ మార్కులు 55%

స్టయిఫండ్: కోర్సుకు ప్రవేశం లభించిన విద్యార్థులందరికి నెలకు రు. 250/- మంజూరీ చేయబడును.

పైన పేర్కొన్న ప్రకారం గడువు తేదీదాటిన తరువాత వచ్చే నిర్ణీత ఫారములోని దరఖాస్తులు పరిశీలించబడవు. దరఖాస్తుఫారం రిజిస్ట్రేషన్ రుసుము రు. 2/- పై తేదీలోపు అందవలెను.

నిర్ణీత ఫారమును మేనేజర్, యూనివర్సిటీ ప్రెస్ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్-7నుండి ప్రతికి 25 పైసలు మరియు సరిపోయే పోస్టల్ స్టాంపులు పంపి పొందవచ్చును.

(ఎల్. బి. దేశ్‌పాండే)
ఇన్‌ఛార్జు, రిజిస్ట్రార్

న్యూ సైన్సు కాలేజి
నారాయణగూడ, హైదరాబాద్
పగలు మరియు సాయంత్రం
ప్రీ యూనివర్సిటీ కోర్సుకు ప్రవేశములుగలవు (హ్యూమనిటీస్)

దిగువ కాంబినేషన్లు:
1. ఎకనమిక్స్ & సివిక్స్
2. ఎకనమిక్స్ & గణితము
3. ఎకనమిక్స్ & సైకాలజీ

తెలుగు, హిందీ, ఉర్దు, సంస్కృతం సెకండ్ లాంగ్వేజీలు.

దరఖాస్తు ఫారములను 0-50 న. పై. చెల్లించి కాలేజీ కార్యాలయం నుండి పొందవచ్చును.

ఐ-డి-యల్ టుటోరియల్ కాలేజి
నింబోలి అడ్డ, కాచిగూడా- (ఆం. ప్ర.)

హెచ్. సి. తెలుగు తరగతులు స్త్రీలకు ఈ దిగువ నుదహరించబడిన సమయములో నిర్వహించబడును.

సమయము:
సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 వరకు

ఉద్యోగముచేయు స్త్రీలకు మంచి తరుణము.

చేరదలిచినవారు పై విలాసమున తెలుసుకొనగలరు.

తరగతులు 15-7-64 నుండి ప్రారంభింపబడును.

యం. సి. శాస్త్రి
ఇన్‌ఛార్జి- తెలుగు విభాగం.

కొత్తగా అక్షరాస్యులైన వారికి పదకొండవ పుస్తకముల పోటీ

కొత్తగా అక్షరాస్యులైన వారికి ఉపయోగముగా వుండే పుస్తకముల / హస్తలిఖిత గ్రంథముల పదకొండవ బహుమతుల పోటీకి గ్రంథకర్తలనుండి, ప్రచురణకర్తలనుండి కేంద్ర విద్యామంత్రిత్వ శాఖవారు ఎంట్రీలను కోరుతున్నారు.

ముగింపు తేదీ: ఎంట్రీలు చేరవలసిన ఆఖరుతేదీ 1964 ఆగస్టు 31

ఈ పోటీకి సంబంధించిన వివరములు, బహుమతిగా ఇచ్చేమొత్తము ఎంట్రీనిబంధనలు, ఎంట్రీకై నిర్ణీతఫారము, మొదలైన వివరములకు (ఇంగ్లీషులోకాని, హిందీలోకాని) స్వంతచిరునామా కలిగిన తపాలా బిళ్ళలు అతికించని (23 సెం. మీ × 10 సెం. మీ) కవరులో సహా, సెక్షన్ ఆఫీసరు (ఎస్‌డబ్ల్యు2) కి దరఖాస్తు చేయండి.

మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్
భారత ప్రభుత్వము, న్యూఢిల్లీ-1
DA 64/151

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ
వరంగల్ ఫారెస్టు డివిజను
వేలం ప్రకటన

ఇదుమూలమున ప్రజలకు తెలియజేయునది యేమనగా వరంగల్ ఫారెస్టు డివిజనులోని బొంగు వెదురు కూపులు 1964 సంవత్సరమువి తీసుకొనుటకుగాను వరంగల్ జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయమువద్ద 22-8-1964 వ తేదీ 11 గంటలకు ఉదయము బహిరంగ వేలము వేయబడును. పాట పాడదలచుకొనిన గుత్తేదారులు పాట షరతులు తదితర విషయములు అటవీ శాఖాధికారి కార్యాలయమునుండి పొందవచ్చును.

సం॥ బి. భూమరాజమ్
జిల్లా అటవీ శాఖాధికారి, వరంగల్